జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944

సంపుటి 12 సంచిక 202 విశాఖపట్నం | గురువారం 08 ఏప్రిల్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

# నేడే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు

## గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు



అమరావతి,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే కౌంటింగ్ జరపొద్దని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ జడ్జి వద్దకు వెళ్లి పిటిషన్‌ను పరిష్కరించుకోవాలని ధర్మాసనం సూచించింది. దీంతో ఏప్రిల్ 8న యథావిధిగా పరిషత్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు నిలిపివేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన స్టేని డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ఈ కేసులో ఎస్ఈసీ తరఫున సీవీ మోహన్ రెడ్డి వాదనలు వినిపించగా, పిటిషనర్ వర్ల రామయ్య తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకట రమణ, ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ సుబ్రమణ్యం వాదనలను వినిపించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై సింగిల్ బెంచ్ ఆదేశాలను డివిజన్ బెంచ్‌లో ఎస్ఈసీ సవాల్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి పిటిషన్‌ను హైకోర్టు పరిశీలనలోకి తీసుకుంది. పిటిషన్ వేసిన వర్ల రామయ్య ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి కాదని, వ్యక్తిగత హోదాలో వేసిన పిటిషన్‌ను సింగిల్ బెంచ్ కొట్టేసి ఉండాల్సిందని పేర్కొంది. నాలుగు వారాలు కోడ్ ఉండాలని నిబంధన లేదని ఎస్ఈసీ తెలిపింది. సుప్రీంకోర్టు ఏ సందర్భంలో ఆ ఉత్తర్వులు ఇచ్చిందో పరిగణనలోకి తీసుకోలని ఎస్ఈసీ పేర్కొంది. కోడ్ అమలుతో ప్రభుత్వ కార్యక్రమాలు ఆగిపోతాయని సుప్రీం వ్యాఖ్యానించింది. వీటిని పరిగణనలోకి తీసుకొని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు కొట్టేయాలని ఎస్ఈసీ కోరింది.

# సాగు నీటి ప్రాజెక్టుల ప్రగతిపై జగన్ సమీక్ష



అమరావతి,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. పోలవరంతో పాటు ఇతర ప్రాధాన్య ప్రాజెక్టుల ప్రగతిపై చర్చించారు. కాఫర్ డ్యాంలో ఖాళీలను త్వరగా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. స్పిల్ ఛానల్‌లో మట్టి, కాంక్రీట్ పనులను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. నెల్లూరు, సంగం బ్యారేజీలను మే నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. డిసెంబర్ నాటికి వెలిగొండ రెండో టన్నెల్ పూర్తవుతుందన్నఅధికారులు.. వంశధారలో ఫేజ్–2, స్టేజ్ –2 పనులు జులై నాటికి పూర్తి చేస్తామన్నారు. నేరడి బ్యారేజీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. ఒడిశాతో ఉన్న సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీఎం.. నిర్దేశించుకున్న లక్ష్యంలోగా ప్రాజెక్ట్‌లను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

## తిరుపతి ఉప ఎన్నిక ప్రచారానికి జగన్...

# కారణం ఇదేనా?




అమరావతి,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 14న తిరుపతి ఉప ఎన్నిక ప్రచార బరిలోకి సీఎం జగన్ దిగబోతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి సీఎం జనంలోకి వెళ్లనున్నారు. తిరుపతి లోక్‌సభ పరిధిలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి ఆశించిన మేరకు లేదని పార్టీ వర్గాల సమాచారం. గత మెజార్టీ కూడా దాటే పరిస్థితి లేదని ఇంటెలిజెన్స్ నివేదికలు ఇచ్చాయి. దీంతో తానే ప్రచారానికి వెళ్లాలని జగన్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మరోవైపు హిందూ ధర్మరక్షణకు కట్టుబడి ఉన్నానని చెప్పే ప్రయత్నంలో జగన్ ఉన్నట్లు సమాచారం. తిరుమలలో తాజా పరిణామాల నేపథ్యంలో ప్రచారం అవసరమని సీఎం భావిస్తున్నారు.




### 12 నుంచి శ్రీవారి సర్వదర్శనం నిలిపివేత

అమరావతి,ఏప్రిల్ 07, ప్రజా పాలన ప్రతినిధి: కరోనా వైరస్ మరోమారు విజృంభిస్తుండటంతో అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో పాక్షిక లాక్‌డౌన్ కొనసాగుతున్నది. పాఠశాలలు, పార్కులు, బీచ్‌లు, మాల్స్‌ను మూసివేశారు.

(మిగతా 3లో...)

# 11 నుంచి కార్యాలయాల వద్ద కోవిడ్ వ్యాక్సినేషన్




న్యూఢిల్లీ,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్–19 మహమ్మారిపై పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం మరింత వేగవంతం చేస్తోంది. కార్యాలయాల వద్దకు వెళ్ళి అర్హులైన ఉద్యోగులకు ఈ వ్యాధి నిరోధక వ్యాక్సిన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆదివారంనాటికి దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఈ వ్యాక్సిన్ తీసుకునేందుకు అర్హులైన ఉద్యోగులు, సిబ్బంది కనీసం 100 మంది ఉన్న కార్యాలయాలకు వెళ్ళి వ్యాక్సినేషన్ చేయించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాశారు. ప్రైవేటు, ప్రభుత్వ రంగాల యాజమాన్యాలతో, మేనేజ్‌మెంట్లతో సంప్రదింపులు జరపాలని రాజేశ్ భూషణ్ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులను కోరారు. కార్యాలయాలు, తదితర వర్క్ ప్లేసెస్ వద్ద వ్యాక్సినేషన్ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వర్క్ ప్లేస్ వ్యాక్సినేషన్ సెంటర్లను ఏప్రిల్ 11 నుంచి ప్రారంభించాలని తెలిపారు. కోవిడ్–19 నిరోధక వ్యాక్సిన్ తీసుకోవడానికి 45 సంవత్సరాలు, అంతకన్నా ఎక్కువ వయసు గలవారు అర్హులని తెలిపారు. ఈ కేటగిరీలోకి వచ్చేవారిలో అత్యధికులు వ్యవస్థీకృత రంగంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు, సేవా రంగంలో పని చేస్తున్నారని తెలిపారు. వీరికి వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తేవడం కోసం వారు పని చేసే చోట కోవిడ్–19 వ్యాక్సినేషన్ సెషన్స్‌ను నిర్వహించాలని తెలిపారు. అర్హులు, వ్యాక్సినేషన్‌కు ఇష్టపడేవారు కనీసం 100 మంది ఉంటే, వారు పని చేసే వర్క్ ప్లేసెస్‌కు ప్రస్తుత కోవిడ్ వ్యాక్సినేషన్ సెంటర్లను ట్యాగ్ చేయాలని పేర్కొన్నారు.

# ముంబైలో వ్యాక్సిన్ల కొరత.. 3 రోజుల వరకే నిల్వలు



ముంబై,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: మహారాష్ట్రలో కోవిడ్ ఉధృతంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ రాష్ట్రంలో పలు చోట్ల కోవిడ్ టీకా నిల్వలు అడుగంటనున్నాయి. కేవలం మరో మూడు రోజులకు సరిపడే టీకాలు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు మహా ప్రభుత్వం వెల్లడించింది. టీకా సరఫరాను పెంచాలని కేంద్రాన్ని కోరినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి రాజేశ్ తోప్ తెలిపారు. ముంబై లాంటి నగరాల్లో టీకా నిల్వలు శరవేగంగా తగ్గుతున్నాయని ఆయన చెప్పారు. వ్యాక్సిన్ స్టాక్స్ కేవలం మూడు రోజులకు సరిపడా ఉన్నాయని, మరిన్ని టీకాలు పంపాలని కేంద్రాన్ని కోరామని, ప్రతి రోజు ఇక్కడ అత్యధిక సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని, ముంబైలో కూడా టీకా నిల్వలు కేవలం మూడు రోజులకు మాత్రమే ఉన్నాయని, ఈ పరిస్థితి గురించి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్‌కు వివరించినట్లు ఆరోగ్య మంత్రి రాజేశ్ తెలిపారు. చాలా వరకు వ్యాక్సిన్ సెంటర్లలో డోసులు లేవని, వాటిని మూసివేశామని, డోసులు లేకపోవడం వల్ల చాలా మందిని వెనక్కి పంపేస్తున్నామని, అందుకే కొత్త డోసులు సరఫరా చేయాలని ఆయన కోరారు.

భారతదేశం మహాత్ముల
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయండి
చత్రపతి శివాజీ, ఝల్కారీబాయి వర్ధంతి,
బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే మరియు
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిల సందర్భముగా
ఏప్రిల్ 14న ప్రజా పాలన నేషనల్ తెలుగు దినపత్రికలో
ప్రత్యేక సంచిక వెలువడుతుంది
ఈ ప్రత్యేక సంచిక ఉమ్మడి 23 జిల్లాల్లో
అందుబాటులో ఉండను

శుభాకాంక్షల ప్రకటనల వివరాలు
Size 8x10 colour ₹ 5,000/-
Size 8x5 colour ₹ 2,500/-
Size 8x5. B/w ₹1,000/ -

వివరాలకు :
8886022523, 8886911944
9703496310, 9948725373
లలో సంప్రదించగలరు

Sneha TV NEWS IS RIGHT
ప్రజాపాలన



## ఏపీకి వర్ష సూచన

విశాఖపట్నం,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:రాబోయే మూడు రోజుల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ సూచనలను ఆ శాఖ విడుదల చేసింది. ఉత్తర కోస్తాంధ్ర, యానాంలలో ఈ రోజు ఉరుములు, మెరుపులతో ఒకటి లేదా రెండు చోట్ల తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. రేపు ఒకటి లేదా రెండు చోట్ల తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 30–40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.అలాగే దక్షిణ కోస్తాంధ్రలో ఈ రోజు, రేపు, ఎల్లుండి ప్రధానంగా పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు, రేపు, ఎల్లుండి రాయలసీమలో ప్రధానంగా పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.


బహుజన మిత్రులందరికీ జై భీములు
మిత్రులారా
చత్రపతి శివాజీ, ఝల్కారీబాయి వర్ధంతి, బాబుజగ్జీవన్ రామ్,
మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిల
సందర్భంగా ప్రజాపాలన నేషనల్ తెలుగు దినపత్రిక
స్పెషల్ issue తీస్తున్నాము. బహుజన మిత్రులందరూ
ఈ మహనీయులు చేసినటువంటి త్యాగాలు మరియు
సమాజానికి ఏ రకంగా ఉపయోగపడ్డారో వారి త్యాగాల ఫలితంగా
ఈరోజు బహుజన జాతి మొత్తం వారి వారి హక్కులను
ఏ విధముగా పొందగలుగుతున్నారో వివరిస్తూ వ్యాస రూపంగా
మీరు మాకు రాసి 10th April 2021 లోపు గా
పంపించినచో 14 April 2021 special issue
ప్రజాపాలన నేషనల్ తెలుగు దినపత్రికలో ప్రచురించబడను
కావున మిత్రులారా మీ వ్యాసములు ఈ క్రింది
edts.prajapalana@gmail.com,
What's App
9948725373 లో పంపగలరు

# పోలింగ్ నిర్వహణకు సన్నద్ధం:కలెక్టర్ ఇంతియాజ్

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నికల కొనసాగిపుకు కోర్టు తీర్పు వచ్చిన దృష్ట్యా పోలింగ్ నిర్వహణకు సన్నద్ధం ... జిల్లాలో 2,409 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం ... ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు పోలింగ్ నిర్వహణ ... జిల్లాలో గ్రామీణ ఓటర్లందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి ... జిల్లా కలెక్టర్ ఏ.యండి. ఇంతియాజ్. ఎన్నికల కొనగిపుకు కోర్టు తీర్పు వచ్చిన దృష్ట్యా ఎన్నికల సమాగ్రి, ఎన్నికల సిబ్బంది, ఈ రోజు రాత్రి 7 గంటలలోపు ఆయా పోలింగ్ కేంద్రాలకు చెరుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.యండి. ఇంతియాజ్ అన్నారు. విజయవాడ మాటిసోరీ కళాశాలలో ఏర్పాటు చేసిన విజయవాడ మండల డిస్టిబ్యూషన్ సెంటర్‌ను బుధవారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు ఎంత మంది హాజరైయ్యారు. ఇంకానూ అదనంగా సిబ్బంది అవసరమైతే స్థానికంగా ఉన్న సిబ్బందిని నియమించుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల మెటీరియల్, సిబ్బందిని తరలించడానికి వాహనాలను సిద్ధంగా ఉన్నాయని, ఇంకాను అవసరమైతే రవాణా శాఖ డిప్యూటి ట్రాన్స్పోర్టు కమీషనర్ తో మాట్లాడి వాహనాలను సమకుర్చుకోవాల న్నారు. ఎన్నికల సిబ్బంది విలైనంత త్వరగా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఎన్నికల కంట్రోల్ రూమ్ కు రిపోర్టు చేయాలని కలెక్టర్ అన్నారు. కంట్రోల్ రూమ్ నుండి మండలాల వారిగా ఎన్నికల సమాచారన్ని సేకరించి ఏమైన లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ అన్నారు. పోలింగ్ పూర్తి అయిన తరువాత బ్యాలెట్ బాక్సులను స్టాంగ్ రూమ్ లో బద్రపరిచే వరకు పోలింగ్ అధికారులదే బాధ్యత అని ఈ విషయంలో ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. జడ్ పిటిసి, యంపిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా పివోలు, ఏపివోలు, ఓపివోలకు పోలింగ్ సమాగ్రి పంపిణీ చేయడం జరిగిందని



పోలింగ్ సిబ్బంది అందరూ వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ ఎన్నికలలో కోవిడ్ నియమ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి భౌతిక దూరం పాటించాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో శానిటైజర్లు, ధర్మల్ స్కానింగ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బంది అందరికి మాస్క్ లు శానిటైజర్లు, ఫేస్ షీట్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని, జిల్లాలోని ఓటర్లకు ఏ. యండి విజ్ఞప్తి చేశారు

## ఈ-కామర్స్ ద్వారా చిన్న కిరాణాదారులకు బెస్ట్ ప్రైస్ ప్రోత్సాహం

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఫ్లిప్‌కార్ట్ హెూల్ సేల్, భారతదేశంలో ఏర్పడిన ఫ్లిప్‌కార్ట్ కంపెనీ యొక్క డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ తన క్యాష్ అండ్ క్యారీ వ్యాపారం అయిన బెస్ట్ ప్రైస్ వినియోగదారుల కోసం ఆన్‌లైన్ షాపింగ్ ధమాకా మాసాన్ని ప్రారంభించింది. భారతదేశవ్యాప్తంగా ఉన్న చిన్న కిరాణాదారుల నుంచి పొదుపును పెంచడం, ఈ-కామర్స్ ఆర్డర్ల ద్వారా వారి యొక్క భద్రత, సభ్యుల ఇంటివద్దే వేగంగా డోర్ డెలివరీ చేయడం వంటివి ఈ ప్రచారం యొక్క లక్ష్యాలు. బెస్ట్ ప్రైస్ క్యాష్ అండ్ క్యారీ బిజినెస్ యొక్క సభ్యులు బెస్ట్ ప్రైస్ యాప్, వెబ్‌సైట్ ద్వారా ఆర్డర్లు చేయవచ్చు మరియు నిత్యావసర సరుకులపై 15 శాతం పొదుపును పొందడమే కాకుండా విస్తృత శ్రేణి ఉత్పత్తులను సైతం ఇంటివద్దే డెలివరీ పొందవచ్చు. ఫ్లిఫ్‌కార్ట్ హెూల్‌సేల్, వాల్‌మార్ట్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆదర్శ్ మీనన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్ షాపింగ్ ధమాకా మాసం ఏప్రిల్ 30వ తేదీతో ముగుస్తుందని తెలిపారు.

## జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం





పొన్నూరు, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు మండలం జెడ్పిటిసి ,ఎంపీటీసీ ఎన్నికలకు పోలింగ్ ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ తెలిపారు. మండల పరిధి చింతలపూడి గ్రామం లో ఉన్న చింతలపూడి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణంలో ఎన్నికలకు సంబంధించి పీవోలు, ఏపీవోలతోపాటు పోలింగ్ అసిస్టెంట్లు ,పోలింగ్ క్లర్కులు కు ఆయా పోలింగ్ బూత్ కేటాయించి వారికి పోలింగ్ సామాగ్రిని అధికారులు అందజేశారు. మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డి ఈ. రమేష్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు తో పాటు మౌలిక వసతులు సమకూర్చినట్లు తెలిపారు. ఆయా శాఖల సమన్వయంతో పోలింగ్ నూరు శాతం విజయవంతం చేస్తామని వివరించారు.

## లోపాయి కారి ఒప్పందం కలిసొస్తుందా..?

కోల్ కత్తా, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:పశ్చిమ బెంగాల్ లో ఎన్నికలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ లు పోటాపోటీగా ఉన్నాయి. అయితే ఇప్పటికే బీజేపీ తాను మమత బెనర్జీని బలహీనపర్చానని భావిస్తుంది. ఎక్కువ మంది నేతలను పార్టీలోకి చేర్చుకోవడం ద్వారా మానసికంగా మమత బెనర్జీ ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ చేరికలు మమత బెనర్జీకి ఎంతమేరకు కలసి వస్తాయన్నదే ప్రశ్నగా వినపడుతుంది.గతంలో వామపక్ష కూటమిని మమత బెనర్జీ ఇలానే దెబ్బతీశారు. ఆమె లెఫ్ట్ పార్టీపై అలుపెరగని పోరాటం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నేతలను ఎక్కువ సంఖ్యలో తనపార్టీలో చేర్చుకున్నారు. ఇప్పుడు బీజేపీ సయితం అదే పంథాలో వెళుతుంది. అయితే ఇక్కడ మమత బెనర్జీ బలహీనం కాలేదు. నేతలు వెళ్లిపోయినంత మాత్రాన క్యాడర్, ఓటు బ్యాంకు చెక్కు చెదరలేదన్న ఆత్మవిశ్వాసంతో మమత బెనర్జీ ఉన్నారు.నిజానికి బీజేపీకి అంతకు ముందు పశ్చిమ బెంగాల్ లో పెద్దగా బలం లేదు. కమ్యునిస్లులు, కాంగ్రెస్ పార్టీలు బలహీనం కావడంతో బీజేపీకి పశ్చిమ బెంగాల్ లో రూట్ క్లియర్ అయింది. అందుకే మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ రెండు స్థానాల నుంచి 18 స్థానాలకు ఎగబాకింది. దీంతో ఈ ఎన్నికల సమయంలో మమత బెనర్జీ అప్రమత్తమయ్యారు. ఆ 18 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఉన్న అసెంబ్లీపై ప్రత్యేక దృష్టిని పెట్టారు.మరోవైపు కాంగ్రెస్, కమ్యునిస్టులు బలంగా ఉన్న చోట మమత బెనర్జీ తన పార్టీ నుంచి బలహీనమైన అభ్యర్థులను బరిలోకి దించారన్న విమర్శలను కూడా విన్పిస్తున్నాయి. అక్కడ బీజేపీ నెగ్గకూడదనే మమత బెనర్జీ ఈ ఆలోచన చేశారంటున్నారు. ఎన్నికల తర్వాత అవసరమైతే వామపక్షాలు, కాంగ్రెస్ తనకే మద్దతిచ్చే అవకాశాలు ఉండటంతో బీజేపీ నెగ్గకుండా మమత బెనర్జీ ఈ వ్యూహాన్ని ఎంచుకున్నారని తెలిసింది. అయితే అలాంటి స్థానాలు అతి కొద్దిగానే ఉన్నాయంటున్నారు. మరి మమత బీజేపీపై పోరాటం ఎంతవరకూ పనిచేస్తుందో చూడాలి.

## శ్రీధరన్ ఇమేజ్ ఎంత వరకు..?



తిరువనంతపురం, ఏప్రిల్ 7, :కేరళ ఎన్నికల్లో బీజేపీకి ఏమాత్రం అవకాశాలు లేవు. ఇక్కడ పోటీ ఎల్డీఎఫ్, యూడీఎఫ్ ల మధ్యనే ఉంటుంది. సర్వేలన్నీ పినరయి విజయున్ వైపు మొగ్గు చూపుతున్నాయి. మరోసారి ఎల్డీఎఫ్ అధికారంలోకి రావడం ఖాయమని చెబుతున్నాయి. ఈ తరుణంలో మంచి పేరున్న, వివాదరహితుడిగా ముద్ర ఉన్న శ్రీధరన్ ను బీజేపీ?కి తెరపైకి తెచ్చింది. శ్రీధరన్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటంచింది.మెట్రో మ్యాన్ గా శ్రీధరన్ కు మంచి పేరుంది. జాతీయ స్థాయిలో ఆయన సాధించిన ప్రగతిని కేరళవాసులు నేటికీ గుర్తు చేసుకుంటారు. కానీ అదే సమయంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీని గెలిపించతేంత కాదన్నది వాస్తవం. ఏమీ లేని చోట ఎంతో కొంత పట్టు సాధించాలంటే ఎవరినో ఒకరిని ముందు పెట్టాలి. ఎన్నికలు జరుగుతున్న మిగిలిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించని బీజేపీ ఇక్కడ మాత్రం శ్రీధరన్ ను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది.శ్రీధరన్ కు గొప్ప పేరున్నా 88 ఏళ్ల వయసులో ఆయన పార్టీని విజయపథాన నడిపిస్తారనుకోవడం భ్రమ మాత్రమే. కేరళలో ఇప్పటికే ఓటర్లు ఫిక్స్ అయ్యారంటున్నారు. మరోసారి పినరయి విజయన్ కు అవకాశం ఇస్తే మంచిదన్నది ఎక్కువ మంది అభిప్రాయం. ఎల్డీఎఫ్ నుంచి అధికారాన్ని చేజిక్కించుకోవడానికి యూడీఎఫ్ అన్ని ప్రయత్నాలు చేస్తుంది. అయినా వర్గ విభేదాలు ఆ పార్టీని ఈ ఎన్నికల్లో నిలువునా ముంచుతాయంటున్నారు.ఇక శ్రీధరన్ నేతృత్వంలో బీజేపీ ఎన్ని సీట్లు సాధిస్తుందన్నదే ఆసక్తికరంగా మారింది. ఇక్కడ జయాపజయాలన్నింటినీ పెద్దాయన శ్రీధరన్ పై బీజేపీ వేసింది. కనీసం పది స్థానాలు సాధించుకుంటే చాలునన్నది బీజేపీ నేతల అంతర్గతంగా జరుపుతున్న చర్చల్లో విన్పిస్తున్న మా. అదే సమయంలో బీజేపీ కొన్ని నియోజకవర్గాల్లో ఓట్లను భారీగా చీలుస్తుందంటున్నారు. కానీ అది ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ కు అనుకూలమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తం మీద బీజేపీ పెద్దాయనను బరిలోకి దించి బలం ఉన్నట్లు భ్రమింపచేస్తుంది. పాపం ఈ వయసులో శ్రీదరన్ ఈ రాజకీయ విన్యాసానికి ఎందుకు దిగారో తెలియకుండా ఉంది.

## డీజీపీకి లేఖ రాసిన చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: డీజీపీ గౌతమ్ సవాంగ్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. కుప్పం నియోజకవర్గం పేటగుట్టలో సుబ్రమణ్యస్వామి విగ్రహాల ధ్వంసంపై ఫిర్యాదు చేశారు. జూన్ 2019 నుండి రాష్ట్రంలో ప్రార్థనా స్థలాలపై దాడులు పెరిగాయని తెలిపారు. ప్రభుత్వ ఉదాసీనతతో అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నాయని దుయ్యబట్టారు. నేరస్తుల్ని పట్టుకోకుండా టీడీపీ నేతలపై కేసులు పెడుతున్నారని చెప్పారు. పరిస్థితి తెలుసుకునేందుకు పీఎస్‌కు వెళ్తే కేసులు పెట్టారని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో పలువురు టీడీపీ నేతలపై కేసు నమోదు చేశారు. చంద్రబాబు కార్యదర్శి మనోహర్‌తో పాటు 9 మందిపై కేసు నమోదు చేశారు. బేట గుట్టపై విగ్రహాల ధ్వంసం కేసులో విచారణ కోసం.. టీడీపీ నేతలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విధులకు ఆటంకం కలిగించారని టీడీపీ నేతలపై కుప్పం పోలీసులు కేసు పెట్టారు.



## ఆ రెండు రహదారుల ప్రాధాన్యత పల్నాడులో ఎంతో ఉంది

### త్వరగా నిధులు మంజూరయ్యి, ప్రాజెక్టు జరిగేలా చొరవచూపండి
### కొండమోడు- పేరేచర్ల, దాచేపల్లి-మాచర్ల జాతీయ రహదారుల అభివృద్ధిపై..కేంద్ర కార్యదర్శితో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ

గుంటూరు, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:ఇటీవల జాతీయ రహదారులుగా గుర్తించబడిన కొండమోడు%--%పేరేచర్ల, దాచేపల్లి%--% మాచర్ల మార్గాల అభివృద్ధి గురించి..బుధవారం ఢిల్లీలో కేంద్ర రోడ్లు, రవాణా శాఖ కార్యదర్శి ఆరమనే గిరిధర్‌ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కలిసారు. తమ అభ్యర్థన మేరకు.. ఈ రెండు మార్గాలను జాతీయ రహదారులుగా మార్చటం పట్ల ఎంపీ.. కేంద్ర కార్యదర్శికి ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండు



మార్గాలకు తగు నిధుల కేటాయింపుతో ప్రాజెక్ట్ ను త్వరగా అభివృద్ధి పట్టాలెక్కించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా, వాణిజ్య రవాణాలో ఈ రెండు మార్గాలు కీలక పాత్ర పోషిస్తాయని, వీటి అభివృద్ధి.. పల్నాడు ప్రాంత అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయని విన్నవించారు.

## ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్గి ఉండాలి

### - లయన్స్ క్లబ్ చీరాల అధ్యక్షులు నెరేళ్ల రాముడు

చీరాల (ఒంగోలు), ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: లయన్స్ క్లబ్, చీరాల వారి ఆధ్వర్యములో, ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, విఠల్ నగర్ లోని చైతన్య మనోవికాస కేంద్రంలో, విద్యార్థులకు భోజనము, అవసరమయిన వారికి వస్త్రములు అందజేసినాము. లయన్ దేవకి సుబ్బారావు దాతృత్వముతో కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చీరాల అధ్యక్షులు నెరేళ్ల రాముడు మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్గి ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని తెలిపారు. పలు వస్తువులు వితరణగా అందజేశారు. అనాధ ఆశ్రమానికి అవసరమైన వస్త్రములు అందజేయడంతో పాటు మనోవికాస కేంద్రంలో ఉన్న వారికి భోజనం ఏర్పాట్లు కూడా చేశారు. పిల్లలకు అవసరమయిన





సదుపాయములు సమకూర్చడములో ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు లయన్స్ క్లబ్ చీరాల వారికి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నెరేళ్ల రాముడు, కార్యదర్శి తవ్వా రామకృష్ణ, మారుటూరి రాఘవేంద్రరావు, కాకరపర్తి వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, కిషోర్, మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్దే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

### పేదలకు ఇళ్లు కెటాయించకుండా అడ్డుపడిన నీచుడు చంద్రబాబు నాయుడు
### అందరికీ అభివృద్ధి, సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తుంది జగనన్న ప్రభుత్వం
### దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వ వ్యవస్థలను మేనేజ్ చేసి కోర్టుల ద్వారా ప్రజలకు అభివృద్ధి అందకుండా అడ్డుకుంది చంద్రబాబు నాయుడే అని, అభివృద్దే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గంలో 40వ డివిజన్ కు సంబంధించి రూ.60 లక్షల అంచనా వ్యయంతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో నగర మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి మరియు స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందన్నారు... రాజధానిలో పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం సిద్ధం అయితే... కోర్టు ద్వారా పేద ప్రజలు ఇళ్లు ఇవ్వకుండా అడ్డకుంది చంద్రబాబు నాయుడే అని గుర్తు చేశారు.. ప్రభుత్వాన్ని, ప్రభుత్వం ద్వారా ప్రజలకు మంచి జరగకుండా అడ్డుపడ్డుతుంది చంద్రబాబు, టిడిపి నాయకులే అన్నారు.. అంతీమం గా జగనన్న ప్రభుత్వ హయంలో పేజలకు న్యాయం జరుగుతుందన్నారు. కోర్టు తీర్పు అనంతరం పేదలకు తర్వలో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పేదలకు ఇళ్లుగాని, ఇళ్ల పట్టాలుగాని కెటాయించలేదని గుర్తు చేశారు. విజయవాడ అభివృద్ధిని



మరిచిపోయే విధంగా చంద్రబాబు పాలన సాగిందన్నారు. నగరాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కెటాయించినసీఎం కు ధన్యవాదాలు- మేయర్ శ్రీమతి రాయున భాగ్యలక్ష్మినగరాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ మెహన్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కెటాయించడంతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని నగర మేయరు శ్రీమతి రాయున భాగ్యలక్ష్మి తెలిపారు... వేసవిదృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టినన్నట్లు వివరించారు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 08, ఏప్రిల్ 2021

# మోదీకి ప్రత్యామ్నాయం సాధ్యమా?

భారత దేశంలో రాజ్యాంగం ప్రసాదించిన సమాఖ్య స్ఫూర్తిపై, ప్రజాస్వామ్యంపై భారతీయ జనతా పార్టీ, మోదీ ప్రభుత్వం చేస్తున్న తీవ్రమైన దాడులను ఎదుర్కొనేందుకు భావసారూప్యత గల పార్టీలన్నీ ఏకం కావాలని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లేఖ రాసిన సమయం సంగతి ఎటున్నా, ఆ లేఖలో ఆమె పేర్కొన్న అంశాలన్నిటిపై ఇప్పుడు దేశంలో చర్చ జరుగుతోంది. పశ్చిమబెంగాల్‌లో గతంలో ఎన్నడూ లేనంతగా మమతా బెనర్జీ భారతీయ జనతాపార్టీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటున్నారనడంలో సందేహం లేదు. ఒక జాతీయ పార్టీ సర్వశక్తులొడ్డి రంగంలోకి దిగి తూర్పున ఉన్న ఒక రాష్ట్రంపై అన్ని అస్త్రాలు ప్రయోగిస్తున్న తీరు చరిత్ర పుటల్లో ఒక దండయాత్రనో, అశ్వమేధపర్వాన్నో తలపిస్తోంది. ఈ ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే మమతా బెనర్జీ దేశంలో ఇతర బిజెపి పార్టీలకు సంకేతం పంపారంటే ఎన్నికల తదనంతర ఘట్టానికి సమాయత్తం కావాలని సూచిస్తున్నారన్నట్టే. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు కూడా ఆమె ఆ ప్రతిపక్షాలను ఏకం చేసేందుకు ఒక విఫల యత్నం చేశారు. నిజానికి మమతా బెనర్జీ కంటే ముందుగానే బిజెపి ఉధృతిని, ఊపును దేశంలో ఇతర పార్టీలకంటే ముందుగా గమనించి వివిధ రాష్ట్రాలకు వెళ్లి చర్చలు సాగించే ప్రయత్నం తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు చేశారు. కాని బిజెపి విజృంభణ శక్తిని తక్కువ అంచనా వేయడం, తమను బిజెపి ఏమీ చేయలేదనే ధీమా ఉండడం వల్ల కనీసం ప్రాంతీయ పార్టీలన్నా కలిసికట్టుగా కార్యాచరణ చేయాలన్న అభిప్రాయాన్ని ఆచరణలో పెట్టలేకపోయారు. ఇప్పుడు మమతా బెనర్జీ తన చావక్రిందికి నీరు వస్తున్న సమయంలో దేశంలో ఇతర పార్టీలవైపు చూస్తున్నారంటేనే ఆమె ఒక అభద్రతా భావానికి లోనవుతున్నారనుకోవడానికి కూడా ఆస్కారం ఉన్నది. పశ్చిమబెంగాల్‌లో ఆమె ఒంటరిపోరు చేస్తుండగా ఒకటి రెండు ప్రాంతీయ పార్టీల నేతలు ఆమెకు మొక్కుబడిగా సంఘీభావం ప్రకటించడం మినహా బిజెపిని ఎదుర్కోగల ఒక సమైక్య శక్తిగా వ్యవహరించలేకపోతున్నారు. మమతా బెనర్జీ లేఖ అందుకున్న కాంగ్రెస్ పార్టీ కూడా పలు రాష్ట్రాల్లో బిజెపి ఉధృతిని తట్టుకోలేకపోతున్నది, రెండు తెలుగు రాష్ట్రాలను మినహాయిస్తే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బిజెపిని ఎదుర్కోవడానికి నానా అగచాట్లు పడుతున్నాయి. మమతా బెనర్జీ లేఖలో రాసినట్లు జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయం ఏర్పరిస్తే తప్ప బిజెపిని ఎదుర్కోవడం అంత సులభం కాదు. బిజెపిని ఎదుర్కొనేందుకు వివిధ పార్టీలు కార్యాచరణ రూపొందించే విషయంలో ఇప్పటికే ఆలస్యం జరిగిందా అన్నది చర్చనీయాంశం. గతంలో ప్రత్యామ్నాయం రూపొందించడం ఒక చారిత్రక అవసరంగా ప్రజలు భావిస్తున్న తరుణంలో వివిధ కూటములు ముందుకు వచ్చాయి. ప్రజా వ్యతిరేకతను అందిపుచ్చుకున్నాయి. జనతాపార్టీ, నేషనల్ ఫ్రంట్, యుపిఏ, ఎన్డీఏ లు సమయానికి అనుగుణంగా వ్యవహరించినందువల్లనే ప్రత్యామ్నాయంగా అవతరించగలిగాయి. 2019 ఎన్నికలకు ముందు బిజెపిని ఓడించాలన్న లక్ష్యం కంటే కొందరు నేతలకు తమ నాయకత్వంపైనే అధిక దృష్టి ఉండేది. బిజెపి తిరిగి అధికారంలోకి రాదని వారు భ్రమించి ఆ పార్టీని తక్కువ అంచనా వేశారు. బిజెపి తిరిగి అధికారంలోకి రావడంతో రాహుల్ గాంధీ వంటి నేతలు అస్త్ర సన్యాసం చేయాల్సి వచ్చింది. కాని ఇవాళ దేశంలో పరిస్థితులు పూర్తిగా దిగజారినప్పటికీ, ప్రజల్లో అశాంతి రేగినప్పటికీ, కేంద్రం పట్ల అసంతృప్తి తీవ్రంగా పొడసూపుతున్నప్పటికీ బిజెపియేతర పార్టీల్లో అంతగా చలనం కనపడడం లేదు. తమ ప్రభుత్వాలను తాము కాపాడుకుంటే చాలు అనుకునే పరిస్థితి ఏర్పడింది. సరైన సమయంలో సరైన కార్యాచరణ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందా, లేక ఆయా పార్టీలు తమ అంతర్గత కారణాల వల్ల, బలహీనతల వల్ల కేంద్రాన్ని ఎదిరించలేకపోతున్నాయా, తమ విశ్వసనీయత కోల్పోతున్నాయా అన్న అంశాల గురించి చర్చించడం అవసరం. మమతా బెనర్జీ ప్రకారం బిజెపి దేశంలో ప్రతిపక్ష పార్టీలనన్నిటినీ ఆత్మరక్షణలో పడేసింది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను బలహీనపరచడమో, కూలగొట్టడమో జరిగింది. కేంద్రప్రభుత్వ దర్యాప్తు సంస్థల్ని ఉపయోగించి నాయకులు ఆత్మస్థైర్యం కోల్పోయేలా చేసింది. బిజెపీయేతర పార్టీలు తమ రాజ్యాంగ హక్కుల్ని, స్వేచ్ఛల్ని అనుభవించడం అసాధ్యంగా మారింది. దేశమంతటా ఒకే పార్టీ నియంతృత్వ పాలన క్రిందకు తీసుకురావడమే మోదీ ఉద్దేశం అని మమత అభిప్రాయపడ్డారు. కర్ణాటక, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, కొన్ని ఈశాన్య రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పడిపోయిన తీరు, ఆయా రాష్ట్రాల్లో నేతలపై కేంద్రసంస్థలు నిర్వహిస్తున్న దాడులు, ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలను పెంచడం, వివిధ రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగపరచడం వంటి పరిణామాలు మమతా బెనర్జీ ఆరోపణలను ధ్రువపరుస్తున్నాయి. పశ్చిమబెంగాల్‌లో బిజెపిని ఆమె అడ్డుకుని విజయం సాధిస్తే ఆమె ఊహించిన విధంగానే దేశంలో బిజెపియేతర పార్టీలకు ఒక ఆత్మవిశ్వాసం కలుగుతుంది. ప్రాంతీయ స్థాయిలో ఒక పార్టీని తాము అడ్డుకోగలిగినప్పుడు జాతీయ స్థాయిలో తాము కలిసికట్టుగా పోరి అడ్డుకోగలగమన్న ధైర్యం కలుగుతుంది. ఒకవేళ మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో బిజెపిని అడ్డుకోలేకపోయినా దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయం ఏర్పడే అవకాశాలు మృగ్యమైపోతాయని చెప్పడానికి కూడా ఆస్కారం లేదు. పశ్చిమబెంగాల్‌లో ఫలితాలు ఎలా ఉన్నా, బిజెపి ఇప్పటికీ దేశవ్యాప్త పార్టీ కాదు. 545స్థానాలున్న లోక్ సభలో బిజెపికి 303 సీట్లున్నంత మాత్రాన రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించే హక్కు ఆ పార్టీకి లేదు. ఎందుకంటే ఇవాళ దేశంలోని పలు రాష్ట్రాల్లో బిజెపి పరిస్థితి బలహీనంగా ఉన్నది, దేశంలో వివిధ రాష్ట్రాల అసెంబ్లీల్లో ఎమ్మెల్యేల సంఖ్యాబలం 4036 కాగా వీరిలో బిజెపి ఎమ్మెల్యేలు కేవలం 1374 మంది మాత్రమే. దేశంలో 55 శాతం ఎంపీలు బిజెపికి ఉండొచ్చు కాని ఎమ్మెల్యేలు 30 శాతం మాత్రమే. ఈ ఎమ్మెల్యేల సంఖ్యాబలం కూడా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, బిహార్, కొన్ని ఈశాన్య రాష్ట్రాలకే అధికంగా పరిమితం. బిహార్, నాగాలాండ్, మిజోరం లలో సంకీర్ణ ప్రభుత్వంలో బిజెపి భాగస్వామికాగా, మిగతా వన్నీ గోవా, సిక్కిం, నాగాలాండ్, త్రిపుర వంటి చిన్నా చితక రాష్ట్రాలే. అత్యధిక ఎమ్మెల్యేలు ఉన్న ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, తమిళనాడులలో బిజెపి కేవలం రెండు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నది. బిజెపి అత్యధిక శాతం అంటే దాదాపు 50 శాతం, అంతకుమించి ఓట్లు సాధించిన రాష్ట్రాలు అయిదే- అవి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్. ఉత్తర ప్రదేశ్‌లో 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 41.35 శాతం ఓట్లు సాధిస్తే 2019లో లోక్‌సభ ఎన్నికల్లో నాటికి అది దాదాపు 50 శాతానికి చేరుకుంది. మధ్యప్రదేశ్‌లో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 41.02 శాతం ఓట్లు రాగా అది 2019 లోక్‌సభ ఎన్నికల్లో 58 శాతానికి పెరిగింది. కర్ణాటకలో కూడా 36 శాతం నుంచి51 శాతానికి, గుజరాత్‌లో 49 శాతం నుంచి 62 శాతానికి, రాజస్థాన్‌లో 29 శాతం నుంచి 58 శాతానికి బిజెపి తన ఓట్ల శాతాన్ని పెంచుకోగలిగింది. దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో బిజెపి ఓటు శాతం అటు అసెంబ్లీలోనూ, ఇటు లోక్‌సభలోనూ 20 శాతం లోపే ఉన్నది. ఉదాహరణకు కేరళలో బిజెపికి దాదాపు 13 శాతం ఓట్లు వస్తే తమిళనాడులో 3.66 శాతం మాత్రమే వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి ఓటు శాతం కేవలం 0.96 శాతం మాత్రమే. దేశంలోని ఎమ్మెల్యేల సంఖ్యలో మూడోవంతు కూడా బిజెపికి లేరు. లోక్‌సభలో బిజెపి వచ్చిన సీట్లలో 90 శాతం సీట్లు కేవలం పది రాష్ట్రాల్లోనే వచ్చాయి. అత్యధిక రాష్ట్రాల్లో బిజెపికి 20 శాతం లోపే ఓట్లు లభించాయి, కొన్ని రాష్ట్రాల్లో 1 నుంచి 5 శాతం లోపే ఓట్లు ఉన్నాయి. అటువంటప్పుడు రాష్ట్రాలకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే హక్కు బిజెపిసర్కార్‌కి ఎక్కడి నుంచి వచ్చింది? ఉదాహరణకు ఏపీలో కేవలం ఒక శాతం లోపే ఓట్లున్న బిజెపికి ఆంధ్రుల పోరాటంతో ఆవిర్భవించిన విశాఖ ఉక్కు కర్మాగారం లాంటి సంస్థను అమ్మే నైతిక హక్కు ఉన్నదా?సమాఖ్య స్ఫూర్తితో కాక కేవలం దుందుడుకు ఆధిపత్య భావజాలంతోనే మోదీ సర్కార్ తనకు దేశమంతా ఆమోదయోగ్యత లేకపోయినా దేశ ప్రజలకు సంబంధించి సర్వహక్కులను తనకు ధారాదత్తం చేసుకున్నది. నిజానికి దేశ ప్రజలంతా నూటికి నూరు శాతం మోదీకి ఓట్లు వేసినా తీసుకోకూడని దౌర్జన్య పూరిత నిర్ణయాలను ఆయన సర్కార్ తీసుకున్నదనడంలో సందేహం లేదు. మమతా బెనర్జీ అనుకున్నట్లుగా దేశంలో వివిధ పార్టీలు జాతీయస్థాయిలో ఏకమైనా మోదీని ఎదుర్కోవడం అంత సులభం కాకపోవచ్చు. మోదీ కన్నా, మోదీ భావజాలానికి ప్రత్యామ్నాయ భావజాలం రూపొందించినప్పుడే ప్రజల విశ్వసనీయత చూరగొనడం సాధ్యమవుతుంది.

## రెండు తుపాకుల యుద్ధం

కారణం ఏదైనా కావొచ్చు
మరణం నేలపై వాలింది
రెండు తుపాకుల యుద్ధం
దండకారణ్యంలో దారుణం
ఊపిరి పోసుకుంది
ఓ వైపున భద్రతా బలగాలు
మరోవైపున మావోయిస్టుల
బలగాల మధ్య
పోటాపోటీగా భీకరమైన యుద్ధమే!
తీవ్ర గాయాలతో ఆసుపత్రికి
రక్తసిక్త మరణాలతో మార్చురీకి
విషమ పరిస్థితుల్లో చికిత్సకి
హుటాహుటిన తరలింపు!
ఆపరేషన్ మెరుపు రూపంలో
గుట్టల పైనుంచి తుపాకుల మోత
ఎదురు కాల్పుల పోరాటంలో
ఎన్‌కౌంటరుల కోతతో
చత్తీస్‌గఢ్ సంచలన యుద్ధక్షేత్రమే!
సంయుక్త కూంబింగ్ ఫెయిల్‌తో
జవాన్లు తీవ్రంగా నేలకొరిగారు
బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు
పోలీసుల ఆయుధ సామగ్రి
మటుమాయం
లైట్ మెషిన్‌గన్స్ వాడకం
అండర్ బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు
అత్యాధునిక రాకెట్ల వినియోగం
రక్తపాతం అవనిపై ముగ్గులు వేసింది
ప్రాణ త్యాగాల బెర్తులపై
ఉరేగింపూ లేని ఒంటరి ఎడారిలా!
స్మశానవాటికకు తరలింపు
ఆకళింపు చేసుకోలేని తెగింపు
శాంతి సామరస్యాలకు విఘాతం
అభివృద్ధికి ఆటంకం కల్గించేలా వుంది.

..క

# ఆరోగ్య భారత్‌ను సాధిద్దాం!



'యథాఅన్నం – తథా మన్నం' – ఆగష్టు 2020లో జరిగిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహారం ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ ప్రస్తావించిన సూక్తి ఇది. ఆహారాన్ని బట్టే ఆరోగ్యం, మనసు ఆధారపడి ఉంటాయనేది దీని అర్థం. భారత ప్రభుత్వం 'పోషణ్ అభియాన్' కార్యక్రమానికి ఇస్తున్న ప్రాధాన్యత, ప్రజలకు పౌష్ఠికాహారాన్ని అందించే దిశగా ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రధాని మాటల్లో వ్యక్తమవుతోంది. ఆకలి రహిత స్థితి (జీరో హంగర్)ను సాధించేందుకు భారత ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోంది. కరోనా సవాళ్ళ నేపథ్యంలో ఈ వేగాన్ని మరింత పెంచింది. ప్రజల్లో అవగాహన, ఆచరణలే లక్ష్యంగా జాతీయ పోషకాహార కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తోంది. తిండి కలిగితే కండ కలదోయ్, కండ కలవాడేను మనిషోయ్ అన్నారు గురజాడ. సరైన అహారం సరైన మానవ సమాజాన్ని నిర్మిస్తుంది. శారీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యంగా ఉన్న సమాజమే వేగంగా అభివృద్ధి పథంలో పురోగమిస్తుంది. ఈ స్ఫూర్తితోనే 2030 నాటికి ఆకలి బాధలకు తావు లేని సౌభాగ్య ప్రపంచాన్ని సాకారం చేయాలన్న లక్ష్యాన్ని ఐక్యరాజ్య సమితి నిర్దేశించుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం ఆరోగ్యం అంటే శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధిని పరిపూర్ణంగా సాధించి, ఎలాంటి రుగ్మతలకు తావు లేకుండా ఉండడం. ఇదే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2030 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు త్రికరణశుద్ధితో పని చేస్తోంది. దేశంలో అన్ని రకాల పౌష్ఠికాహార లోపాలను రూపు మాపటంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ, తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలు, చేపడుతున్న చర్యల కారణంగా దేశంలో పోషకాహార పరిస్థితి ఎంతో మెరుగుపడింది. దేశంలోని మహిళలు, పిల్లలు, వయో వృద్ధులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించే లక్ష్యంతో 2017 డిసెంబరులో రూ.9046.17 కోట్లతో పోషకాహార కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం 2018 మార్చి 8న గౌరవ భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా రాజస్థాన్?లోని ఝున్ ఝునులో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. పోషకాహార కొరతను తగ్గించడం, రక్తహీనత సమస్యల లేకుండా చూడడం, పుట్టబోయే శిశువులు సరైన బరువుతో పుట్టేలా చూడడం మొదలైనవి ఈ కార్యక్రమ లక్ష్యాల్లో ప్రధానం. దీనితో పాటు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కార్యక్రమాలు రూపొందిస్తోంది. ప్రభుత్వ కృషి ఇలా సాగుతుండగానే ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా భారత్‌లోనూ ప్రవేశించింది. అయితే ఈ మహమ్మారిని భారతదేశం సమర్థవంతంగా ఎదుర్కోగలగడమే గాక, దీని నుంచి కొత్త పాఠాలు నేర్చుకుని ఆచరణలో పెట్టింది. కరోనా మహమ్మారి పౌష్ఠికాహార ప్రాధాన్యత ఏమిటో మరోసారి తెలియజెప్పింది. ఆహార భద్రతకే పరిమితంగాక, పోషకాహార భద్రత మీద కూడా మరింత దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరాన్ని కళ్ళకు కట్టింది. ఈ దిశగా అభివృద్ధి సాధించేందుకు ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకువచ్చే విధంగా ప్రచారం చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఇందుకోసం ప్రభుత్వం "భారతీయ పోషణ్ కృషి కోశ్" ఏర్పాటులో నిమగ్నమైంది. దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో పండే పంటలు, వాటి పోషక విలువలకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. ఈ విధంగా ప్రజలు తమ ప్రాంతాల్లో పండే పంటలను, అందులో ఉండే పోషక విలువలను తెలుసుకునే అవకాశం ఉంది. రేపటి భారత పౌరులైన విద్యార్థుల్లో పోషకాహారం గురించి చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో పిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమేగాక వారిలో మరింత చైతన్యం తీసుకువచ్చేందుకు పోషకాహారం గురించి పోటీలు కూడా నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గుజరాత్‌లో ఐక్యతా ప్రతిమ సమీపంలో పోషకాహార పార్కును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అక్కడ పోషకాహారానికి సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని పొందవచ్చు. దేశవ్యాప్తంగా కీలకమైన ప్రదేశాల్లో ఇలాంటి పోషకాహార పార్కులను అభివృద్ధి చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. వీటితో పాటు విద్యార్థుల కోసం మరింత ప్రత్యేకంగా ప్రతి తరగతిలో పోషకాహార మానిటరును, కార్డులను ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతోంది. ఇలా ఎాం ేకతి క ౕ త ౕ న ం వినియోగించుకుంటూ, పోషకాహార భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆరోగ్యభద్రత, పోషకాహార భద్రత లాంటి అంశాల విషయంలో ప్రభుత్వం కృషి చేస్తే సరిపోదు. ప్రజల్లో అవగాహన మరింత పెరగాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే పిల్లలు, తల్లుల్లో పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు ప్రజలందరి భాగస్వామ్యంతో సంపూర్ణ పోషణ్ మహ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం దిగ్విజయంగా నిర్వహించింది. అయితే ఈ స్ఫూర్తి ఇక్కడితో ఆగిపోకూడదు. మనం ఏం తింటున్నామనే విషయం మీద ప్రతి ఒక్కరూ దృష్టి కేంద్రీకరించాలి. ప్రజల్లో పౌష్ఠికాహార విజ్ఞానం పట్ల అవగాహన పెరిగినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం, తద్వారా అభివృద్ధి చెందిన సమాజం సాధ్యమౌతాయి. భారతదేశంలో 130 కోట్ల ప్రజలు ఉండగా ప్రతి ముగ్గురిలో ఒకరు పోషకాహారలోప సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆరేళ్ళలోపు పిల్లల్లో 33 శాతం మంది ఎత్తుకు తగ్గ బరువు లేరు. అంతే కాదు ప్రతి ముగ్గురు మహిళల్లో ఇద్దరు రక్తహీనతతో బాధపడుతున్నారు. దీనికి కారణం పేదరికం మాత్రమే కాదు, అవగాహన లోపం కూడా. ఈ రోజుల్లో చెప్పుకోదగిన స్థాయిలో చదువుకున్న యువత కూడా పోషకాహార లోపంతో బాధపడుతోంది. దీనికి కారణం ఎలాంటి పోషణ లేని జంక్ ఫుడ్?కు అలవాటు పడడమే. పోషకాహార లోపం పల్లెలకే పరిమితం కాలేదు. పట్టణాల్లో మరింత అధికంగా విస్తరిస్తోంది. నేటికీ కేవలం బేకరీల్లో దొరికే ఆహారంతో కడుపునింపుకునే ఉద్యోగుల సంఖ్య చాలానే ఉంది. వీరందరికీ పోషకాహారం ప్రాధాన్యత తెలిసినప్పటికీ ఆచరణలో మాత్రం సరైన నిర్ణయం తీసుకోలేక పోతున్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపు ముర్రుపాలు ఇవ్వాలనే విషయం ప్రతి ఒక్కరికీ తెలిసినప్పటికీ 57 శాతం మంది మాత్రమే దీన్ని పాటిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహిళలు, పిల్లల విషయంలో సమాజంలో నేటికీ ఎన్నో మూఢనమ్మకాలు, అవగాహనా లోపాలు, ఆచరణా లోపాలు కొనసాగుతునే ఉన్నాయి. వీటన్నింటినీ చరమగీతం పాడే విధంగా ప్రజల ఆలోచనా ధోరణి మారినప్పుడే ప్రభుత్వ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా సంపూర్ణ పోషణ్ మాహ్ లాంటి కార్యక్రమాల విజయంలో ప్రజల అవగాహన కంటే, ఆచరణే మరింత కీలకం.




## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


చీరాల (ఒంగోలు),ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: భారత దేశ పునర్నిర్మాణం, పూర్వవైభవం కోసమే బీజేపీ ఆవిర్భవించిందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. చీరాల గడియార స్తంభం సెంటర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నేతలు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. బండారుపల్లి హేమంత్ కుమార్, మువ్వల వెంకటరమణారావు, వారణాసి మల్లికార్జునరావు, అర్వపల్లి కుమార్, ఎస్.నాగేశ్వరరావు, మేడికొండ భరణి, రాజేంద్ర, చంద్రశేఖర్, లలితానంద్ ప్రసాద్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా:మున్సిపల్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు



చీరాల (ఒంగోలు), ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల మున్సిపాలిటీలో 19 వ వార్డు సచివాలయం సిబ్బందితో,19వ వార్డు కౌన్సిలర్ మించాల. సాంబశివరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రవేశపెట్టిన ప్రతి పథకం, అర్హులైన ప్రతివారికి లబ్ధి చేకూరేలా చూడాలని, వార్డులో ఉన్న సమస్యలను, తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్‌బాబు సహకారంతో, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని వార్డు కౌన్సిలర్ మించాల సాంబశివరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమాకు త్వరలో మరో షాక్...?



విజయవాడ ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:మాజీ మంత్రి దేవినేని ఉమాకు రెండున్నర దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ లేనంత గడ్డు పరిస్థితి ఎదురవుతోంది. 1999 ఎన్నికలకు ముందు తన అన్న దివంగత మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ రాజకీయ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని ఉమా నందిగామను కంచుకోటగా మార్చుకున్నారు. ఏ ఎన్నిక అయినా.. పార్టీ అధికారంలోకి వచ్చినా.. రాకపోయినా గెలుపు మాత్రం అక్కడ దేవినేని ఫ్యామిలీదే అయ్యింది. ఆ మాటకు వస్తే ఆ నియోజకవర్గంలో ఇప్పటికీ దేవినేని కుటుంబానికి మంచి పట్టే ఉంది. టీడీపీ అభ్యర్థులు ఇప్పటికీ దేవినేని ఉమానే డిసైడ్ చేస్తారు. అక్కడ ఆ ఫ్యామిలీకి ఉన్న పట్టును గ్రహించే దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి నందిగామను ఎస్సీలకు రిజర్వ్ చేయించారన్న టాక్ కూడా ఉంది. కంచుకోట నందిగామ ఎస్సీలకు రిజర్వ్ కావడంతో దేవినేని ఉమా పక్కనే ఉన్న మైలవరం నియోజకవర్గంకు మారారు. మైలవరంలో కూడా దేవినేని ఉమాకు మంచి పట్టే ఉంది. అక్కడ వరుసగా రెండు సార్లు గెలిచినా చెమటోడ్చారనే చెప్పాలి. గత ఎన్నికల్లో మాత్రం మైలవరంలో ఉమా ఓడిపోక తప్పలేదు. దేవినేని కుటుంబానికి చిరకాల రాజకీయ శత్రువులు అయిన వసంత ఫ్యామిలీ నందిగామలో దేవినేని సోదరులపై ఓడిపోయింది. దశాబ్దాల పాటు ఈ రెండు కుటుంబాల మధ్య సాగిన పోరులో ఎట్టకేలకు గత ఎన్నికల్లోనే వసంత కృష్ణప్రసాద్ (కేపీ) దేవినేని ఉమాను ఓడించి రివేంజ్ తీర్చుకున్నారు. ఇక మైలవరంలో దేవినేని ఉమాను ఎప్పటికప్పుడు రాజకీయంగా అణిచివేసేందుకు కేపీ అలెర్ట్‌గా ఉంటున్నారు. పంచాయతీ ఎన్నికల్లో అయితే టీడీపీ కేవలం నియోజకవర్గం మొత్తం మీద మూడే మూడు గెలిచింది. దీనిని బట్టే ఇక్కడ కేపీ వ్యూహాలు ఎలా ఉన్నాయో తెలుస్తోంది. అటు వైసీపీ అధిష్టానం కూడా దేవినేని ఉమాను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తుండడంతో పాటు మైలవరంలో ఎప్పటికీ నిలదొక్కుకోకూడదనే ప్లాన్ వేస్తోంది. ఇందుకోసం కేపీకి తోడుగా తలశిల రఘురాం సైతం ఇక్కడ బాధ్యతలు తీసుకున్నారు. కమ్మ సామాజిక వర్గానికే చెందిన రఘురాం జగన్ రూట్ మ్యాప్ కోఆర్డినేటర్. 2014కు ముందు నుంచే ఆయన జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. తలశిల రఘురాంది మైలవరం నియోజకవర్గమే.. ఈ నియోజకవర్గంలో కీలక గ్రామం అయిన గొల్లపూడి ఆయన స్వగ్రామం. దేవినేని ఉమాను నియోజకవర్గంలో రాజకీయంగా మరింత అణిచివేసేందుకు కేపీ, రఘురాం ఇద్దరూ కలిసి పని చేస్తున్నారు. ఇది జగన్ ఆదేశాల ప్రకారమే జరుగుతోందని కూడా తెలుస్తోంది. ఇటీవల గొల్లపూడి గ్రామంలో టీడీపీకి చెందిన ఐదుగురు ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు ఆ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి సైతం వైసీపీలో చేరిపోయారు. ఇది దేవినేని ఉమాకు పెద్ద ఎదురుదెబ్బ. ఈ మార్పు వెనక రఘురాం కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెపుతున్నాయి. రఘురాం అటు జగన్ వద్ద మంచి మార్కులు వేయించుకునే క్రమంలో ఇప్పటి వరకు తెరవెనక కీలక పాత్ర పోషించినా ఇప్పటి నుంచి తెరముందుకు వస్తోన్న పరిస్థితి. మరి ఈ ఇద్దరు నేతలు దేవినేని ఉమాను మైలవరంలో ఎంత వరకు కట్టడి చేస్తారో ? చూడాలి.

# 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉర్దూ పాఠశాలను అభివృద్ధి పరుస్తాం





చీరాల (ఒంగోలు), ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల నియోజకవర్గం మున్సిపల్ పరిధిలో 19 వ వార్డు, గంజిపాలెంలో ఉన్న ఉర్దూ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో, పాఠశాలను వార్డు కౌన్సిలర్ మించాల.సాంబశివరావు పరిశీలించారు. స్థానిక చీరాల 19వవార్డు గంజిపాలెంలో ఉన్న, 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉర్దూ పాఠశాలను, మున్సిపల్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న విద్యార్థులు, వారి పాఠశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. రేకులతో ఉన్న పాఠశాల పైకప్పు సరిగా లేకపోవడంతో, వర్షపు నీరు అంతా పాఠశాలలో చేరి, పిల్లలకు ఇబ్బందికరంగా ఉంది అని, మరో క్లాస్ రూమ్‌లో పై కప్పు ఇనుపరేకులు ఉండటం వల్ల, ఆ వేడికి విద్యార్థులు ఎవ్వరూ పాఠశాలకు రావడం లేదని ఉపాధ్యాయులు వారికి చెప్పారు. పాఠశాల ముందు ఉన్న రోడ్డు ఎత్తుగా ఉండటంతో, వర్షపు నీరు మొత్తం పాఠశాలలోకి చేరటం జరుగుతుందని,చుట్టూ ఉన్న గోడలు పగుళ్ళు ఏర్పడి శిథిలావస్థకు చేరాయి అని, ఇలా ఉండటంతో విద్యార్థుల హాజరు శాతం కూడా తగ్గుతుందని, ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. సమస్యలన్నీ పరిశీలించిన కౌన్సిలర్ మించాల సాంబశివరావు మాట్లాడుతూ, 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు, పాఠశాల సమస్యలను చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వారి తనయుడు కరణం వెంకటేష్ బాబు దృష్టికి తీసుకొని వెళ్లి, ఈ ఉర్దూ పాఠశాలను అభివృద్ధి పరుస్తాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు,సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వారసులుకు కాకుండా...!



గుంటూరు, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:జూనియర్ అని అంటారు కానీ ఆయన చాలా విషయాల్లో సీనియరే. నందమూరి వంశంలో తాత తారక రామారావుకు తగిన మనవడు అని కూడా పేరు తెచ్చుకున్నాడు. ఎక్కడా తడబాటు పొరపాటు లేకుండా చక్కంగా తెలుగులో మాట్లాడడం జూనియర్ ఎన్టీఆర్ కే చెల్లు. ఆయన ముఖ వర్చస్సు కానీ చెప్పే విషయం మీద ఉన్న అధికారం కానీ జనాల్లో ఈజీగా కనెక్ట్ అయ్యేలా చేస్తాయి. కేవలం 18 ఏళ్ల వయసులోనే సింహాద్రి వంటి ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి నాటి టాప్ స్టార్ల వెన్నులో చలి పుట్టించిన జూనియర్ ఎన్టీఆర్ పైలా పచ్చీస్ వయసులో తెలుగుదేశానికి మద్దతుగా ఉమ్మడి ఏపీలోఊరూ వాడా పదునైన ఉపన్యాసాలు ఇచ్చి టీడీపీ అధినాయకత్వానికే వణుకు కలిగేలా చేశారు.తాజాగా మీడియా సమావేశంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో తన ప్రవేశం గురించి నో చెప్పకుండా నర్మగర్భ వ్యాఖ్యలు చేయడం టీడీపీ అధిపతులకు, భావి వారసులకు దడ పుట్టించే పరిణామమే. రాజకీయాల గురించి మాట్లాడడానికి ఇది సమయం సందర్భం కాదని చెబుతూ దాని గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుందామని ముక్తాయింపు ఇచ్చారు జూనియర్ ఎన్టీఆర్ . అదే చంద్రబాబు, లోకేష్ బాబులకు షాక్ ఇచ్చే వార్త. నిజంగా జూనియర్ కి పాలిటిక్స్ మీద ఆసక్తి లేకపోతే ఇపుడెందుకీ ప్రశ్న అంటూ తప్పించేసేవాడే అన్న చర్చ కూడా ఉంది.జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావడానికి సమయం సందర్భం ఉంది. ఆయనే చెప్పినట్లుగా అవి కుదిరిన నాడు జూనియర్ పొలిటికల్ అరేంగేట్రం ఒక్క లెక్కలో ఉంటుందని కూడా సన్నిహితులు అంటున్నారు. జూనియర్ ఎన్టీఆర్ చాలా తెలివైన వాడు. టీడీపీ ఇపుడు చంద్రబాబు చేతిలో ఉంది. ఆయన ఘోర పరాజయాల పరంపరను కొనసాగిస్తూ వస్తున్నారు. ఆయనకు 2024 చివరి ఎన్నికలు అవుతాయన్న మాట కూడా ఉంది. జగన్ వేవ్ లో మరోసారి టీడీపీ గెలవకపోతే జూనియర్ ఎన్టీఆర్ కి అదే అతి పెద్ద చాన్స్ గా మారుతుంది అంటున్నారు. టీడీపీ లో తాను చేరడం కాదు ఆ పార్టీ పెద్దలే తన వెనకాల చేరే రోజు కూడా వస్తుందని ఆయన భావిస్తున్నట్లుగా చెబుతున్నారు.ఎన్టీయార్ పార్టీ పెట్టారు. కానీ ఆయన వారసులుగా ఎంతో మంది కుమారులు ఉన్నా ఎవరూ ముఖ్యమంత్రి పీఠం అందుకోలేకపోయారు. అల్లుడు చంద్రబాబు అనూహ్యంగా పగ్గాలు అందుకున్నాడు. ఇపుడు ఆయన తన వారసుడిగా కుమారుడు లోకేష్ ఉండాలని తలపోస్తున్నారు. అయితే ముందే చెప్పుకున్నట్లుగా ఎవరికైనా ఏ పదవి అయినా రాసిపెట్టి ఉండాలి. చూడబోతే అటు నారా ఫ్యామిలీలో కానీ ఇటు నందమూరి వారసుల్లో కానీ చూస్తే అదృష్ట జాతకుడు జూనియర్ ఎన్టీఆర్ అనే అంతా భావిస్తున్నారు. అన్నీ అనుకూలించి జగన్ మీద జనాలకు విరక్తి పుట్టిన నాడు అంటే 2029 నాటికి జూనియర్ రాజకీయ అరంగేట్రం చేస్తాడని అంటున్నారు. మొత్తానికిజూనియర్ ఎన్టీఆర్ రాజకీయాసక్తి ఇప్పటికైతే చంద్రబాబు, లోకేష్ లకు రాత్రుళ్ళు నిద్రపట్టనీయకుండా చేస్తుంది అనడంలో సందేహం ఏ మాత్రం లేదు.

# మూడు రాజధానులు ఏర్పాటు ఎండా మావియేనా?




విజయవాడ ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:మూడు రాజధానులు ఏర్పాటు చేయడం ఎండా మావిలా కనిపిస్తుంది.ఇంత వరకు బాగానే ఉన్నా.. ఇప్పటి వరకు న్యాయపరంగా.. ఈ విషయంలో అనేక చిక్కులు వచ్చాయి. అమరావతి రైతులు.. ఇప్పటికే.. కోర్టుకు వెళ్లారు. తమకు అన్యాయం జరుగుతోందని వాదిస్తున్నారు. ఇక ప్రజాసంఘాల నాయకులు కూడా ఇప్పటికే కోర్టులో పిటిషన్లు వేశారు. దీనికితోడు హైకోర్టు ఆదేశాల మేరకు అన్ని పార్టీలు కూడా .. ఈ రాజధానుల అంశంపై.. హైకోర్టులో అఫిడవిట్లు దాఖలు చేశాయి. ఇంత వరకుబాగానే ఉంది. ఇప్పటికే వాటిపై విచారణ పూర్తయింది. అయితే.. ప్రధాన న్యాయమూర్తి మార్పుతో తిరిగి అవన్నీ .. విచారణకు వస్తున్నాయి. దీనివల్ల జగన్ పెట్టుకున్న మూడు రాజధానుల టార్గెట్ ఇప్పటి వరకు పూర్తికాలేదు. అయితే.. మే 6న ఎట్టి పరిస్థితిలోనూ విశాఖకు వెళ్లిపోవాలని .. జగన్ భావిస్తున్నారు. ఏదో ఒక రూపంలో అక్కడ పాగా వేయాలని అనుకుంటున్నారు. అయితే.. ఇప్పుడు మూడు రాజధానుల విషయంలో న్యాయ రాజధానిని తరలించేందుకు రాష్ట్రపతి నోటిఫై చేయాల్సిన అవసరం ఉంది. అంటే.. దీనికి సంబంధించి ఇప్పటికే అమరావతిలో హైకోర్టును ఏర్పాటు చేశారు. దీనిని ఇప్పుడు కర్నూలుకు తరలించాలి. అంటే.. దీనికి మళ్లీ అసెంబ్లీలో తీర్మానం చేసి.. కేంద్రానికి పంపించి.. అక్కడ ఆమోదం పొంది.. మళ్లీ రాష్ట్రపతి నోటిఫై చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది.. ఈ ఏడాది అయ్యే పరిస్థితి లేదని.. తాజాగా కేంద్రం నుంచి సమాచారం వచ్చింది. అదే సమయంలో విశాఖకు పాలనా రాజధానిని తరలించేందుకు కూడా విశాఖ ఉక్కుఉద్యమం అడ్డుగా వస్తోంది.ఇప్పటికే కార్మిక సంఘాలు అక్కడ రాజధానిని ఏర్పాటు చేసేందుకు ముందుగానే తమ సమస్య పరిష్కరించాలని.. పట్టుబడుతున్నాయి. అంటే.. ఉక్కును ప్రైవేటీ కరించకుండా.. కేంద్రం నుంచి సరైన హామీనైనా పొందాలి. లేదంటే.. ఉక్కును ప్రైవేటీకరించకుండా పటిష్టమైన చర్యలైనా తీసుకోవాలి. లేకపోతే.. అక్కడ స్థానికంగా కార్మికులు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండడం గమనార్హం. వైసీపీ అధినేత సీఎం జగన్ కీలక నిర్ణయం మూడు రాజధానులు ఏర్పాటు చేయడం. అమరావతి రాజధాని కేవలం ఒక సామాజిక వర్గానికి ఒక వర్గానికి మాత్రమే పరిమితమైందని. దీనివల్ల రాష్ట్రం మొత్తానికి ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండదని.. జగన్ భావిస్తున్నారు. అంతేకాదు.. ముందుముందు.. ప్రాంతాల వారీగా ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని కూడా జగన్ భావిస్తున్నారు. ఈ విషయం ఇప్పటికే.. అసెంబ్లీలో స్పష్టం చేయడం.. అమరావతి ఉద్యమాన్ని కూడా పక్కన పెట్టి.. మూడు రాజధానులకు ముందుకు దూకడం తెలిసిందే. కేంద్రం కూడా మూడు రాజధానులైనా.. ముప్పై రాజధానులైనా తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో మూడు రాజధానుల ఏర్పాటు ఇప్పట్లో సాధ్యం అయ్యేలా కనిపించడం లేదని వైసీపీ వర్గాలే పేర్కొంటుండడం గమనార్హం.మరిఏం జరుగుతుందో చూడాలి.

# వివాదాస్పదంగా మారిన 'గ్లాసు' గుర్తు

తిరుపతి ఏప్రిల్ 7:;ప్రస్తుతం ఏపీలో ఎక్కడ చూసినా కూడా తిరుపతి బై పోల్ గురించే చర్చ. ఈ ఎన్నికల్లో అన్ని పార్టీలు కూడా సత్తా చాటాలని చుస్తూండటం తో తిరుపతిలో హైటెంక్షన్ నెలకొంది. బీజేపీ జనసేన ఓ వైపు విజయం మాదే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు ప్రజా బలం మాకే ఉందని అధికార పక్షం వైసీపీ గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తుంది. ఇక టీడీపీ కూడా తిరుపతి లో విజయం సాధించి మళ్లీ తిరిగి ఫామ్ లోకి రావాలని చూస్తుంది. ఇదిలా ఉంటే ... ఈ ఉప ఎన్నికల సమయంలో జనసేన కి ఈసీ ఊరటనిచ్చింది. జనసేన ఊరట కలిగించడం కోసం బీజేపీ పెద్దలు కూడా తీవ్రంగానే శ్రమించారు. ఎట్టకేలకి అనుకున్నది సాధించడంతో ప్రస్తుతం బీజేపీ జనసేన శ్రేణులు కలిసి తిరుపతి విజయం కోసం వ్యూహాలు అమలు చేస్తున్నారు.అసలేమైంది అంటే...జనసేన పార్టీకి గతంలోనే గాజు గ్లాస్ గుర్తును కేటాయించింది కేంద్ర ఎన్నికల సంఘం. అయితే ప్రస్తుతం తిరుపతి ఉప ఎన్నికలో జనసేన నేరుగా బరిలో దిగడం లేదు. మిత్ర పక్షం బీజేపీ అభ్యర్థికి మద్దతు తెలిపింది. జనసేన బరిలో లేకపోవడంతో గాజు గ్లాసు గుర్తును నవతరం అనే పార్టీకి కేటాయించింది ఎన్నికల సంఘం. దీనితో వివాదం మొదలైంది. రాష్ట్రంలో అధికార పార్టీనే ఈ కుట్ర చేసిందని.. తిరుపతి ఉప ఎన్నికలో ఓటమి భయంతో జనసేన గుర్తును వేరే వారికి కేటాయించింది అంటూ ఇటు బీజేపీ అటు జనసేన నేతలు కార్యకర్తలు మండిపడ్డారు. కేవలం విమర్శలతోనే సరిపెట్టుకోకుండా పోరాటం చేసింది బీజేపీ. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘాన్ని బీజేపీ- జనసేన నేతల ప్రతినిధి బృందం కలిసింది. నవతరం పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయించడంపై బీజేపీ జనసేన నేతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

# మళ్లీ రఫేల్ రచ్చ..!



యుద్ధ విమానాల కోసం ఫ్రాన్స్‌లోని డసాల్ట్ ఏవియేషన్ సంస్థతో భారత్ ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందంపై గతంలో కాంగ్రెస్ ఆరోపణలు గుప్పించింది.ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక యుద్ధ విమానాలు రఫేల్ ఒప్పందంపై మరోసారి దుమారం రేగుతోంది. ఒప్పందం సమయంలో భారత్‌లోని ఓ మధ్యవర్తికి 1.1 మిలియన్ యూరోలు కమిషన్ కింద డసాల్ట్ ఏవియేషన్ సంస్థ చెల్లించినట్టు ఫ్రెంచ్ మీడియా కథనం ప్రచురించింది. దీంతో రఫేల్ వ్యవహారంలో కుంభకోణానికి పాల్పడ్డారని కేంద్రంపై గతంలో విమర్శలు గుప్పించిన కాంగ్రెస్‌కు మరో అవకాశం లభించింది.రఫేల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ డసాల్ట్ ఏవియేషన్ భారత్‌లోని ఓ మధ్యవర్తికి దాదాపు 1.1 మిలియన్ యూరోలు (దాదాపు పది కోట్లు) కమిషన్‌గా ఇచ్చినట్లు ఏప్రిల్ 4న ఫ్రాన్స్ మీడియా 'మీడియా పార్ట్' ఓ కథనాన్ని ప్రచురించింది. ఫ్రాన్స్ అవినీతి నిరోధక సంస్థ (ఏఎఫ్ఏ) ఆడిటింగ్‌లో ఈ విషయాలు వెల్లడయినట్టు అందులో పేర్కొంది. అగస్టా వెస్ట్‌లండ్ హెలికాప్టర్ల ఒప్పందంలో మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న సుశీల్ గుప్తా పేరును ప్రస్తావించి, ఆయనే మధ్యవర్తి అని తెలిపింది.అయితే రఫేల్ నమూనాల తయారీకే ఆ మొత్తాన్ని వినియోగించినట్లు డసాల్ట్ వివరణ ఇచ్చిందని మీడియా పార్ట్ తెలియజేసింది. అయితే, ఈ నమూనాలను తయారుచేసిన ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఖాతాదారులకు గిఫ్టులు కింద 2017లో 508,925 యూరోల ఖర్చుచేసినట్టు గుర్తించిన ఏఎఫ్ఏ ఆడిటింగ్ ఇన్‌స్పెక్టర్లు ఆశ్చర్యం వ్యక్తం చేశారని వివరించింది.బహుమతి ఖర్చుల కింద రాసిన మొత్తం భారీగానే ఉంది.. ఫ్రెంచ్ చట్టం ఖచ్చితమైన పరిమితులను నిర్దేశించనప్పటికీ, ఖరీదైన గడియారం లేదా అనేక వందల యూరోలతో ఖరీదైన డిన్నర్ ఇవ్వడం అవినీతి కిందకు వస్తుందని అక్కడ రాజ్యాంగ సూత్రాలు సూచిస్తున్నాయి. 'ఇది సాధారణ బహుమతి కంటే పెద్దది' అని నివేదిక పేర్కొంది. 2017 మార్చి 30 న పంపిన ఇన్వాయిస్‌లో డెఫిసెస్ సొల్యూషన్స్ అనే భారతీయ సంస్థకు సరఫరా చేసినట్టు, మొత్తం 50 నమూనాలు ఒక్కోదానికి 20,357 యూరోలు చెల్లించినట్టు నివేదిక తెలిపింది.డెఫిసెస్ సొల్యూషన్ సంస్థ అగస్టావెస్ట్ లాండ్ హెలికాప్టర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుశీల్ గుప్తాని కావడం గమనార్హం. ఫ్రాన్స్ నుంచి భారత్‌కు రఫేల్ యుద్ధ విమానాలు చేరుకుంటున్న సమయంలోనే ఈ వార్తలు రావడం దేశ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపుతోంది. ముందు నుంచీ తాము వ్యక్తం చేసిన అనుమానాలు నిజమేనని రుజువయ్యాయని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తోంది.అంతేకాదు, పూర్తిస్థాయి దర్యాప్తు జరగాల్సిందేనని, ఒప్పందంపై తమ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తోన్న ఆరోపణలు సరైనవేనని తాజా ఫ్రెంచ్ మీడియా కథనం ద్వారా తెలుస్తోందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా వ్యాఖ్యానించారు. యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలో డసాల్ట్ ఏవియేషన్ భారత్‌కు చెందిన మధ్యవర్తికి 1.1 మిలియన్ యూరోలు 'కమిషన్'గా ఇచ్చినట్లు ఫ్రాన్స్ అవినీతి నిరోధక సంస్థ ఆడిటింగ్‌లో తేలడమే దీనికి సాక్ష్యమని పేర్కొన్నారు. ఆ మొత్తాన్ని 'వినియోగదారులకు బహుమతులు'గా డసాల్ట్ ఏవియేషన్ చూపించడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు.రాఫెల్ ఒప్పందంపై అవినీతి ఆరోపణలు పూర్తిగా నిరాధారమని బీజేపీ కొట్టివేసింది. ఒప్పందంపై దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఇదివరకే నిరాకరించిందని, అలాగే ఎలాంటి అక్రమాలు జరుగలేదని కాగ్ కూడా పేర్కొన్నదని గుర్తుచేసింది. కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఓటమిపాలైందని ఎద్దేవా చేశారు. ఫ్రెంచ్ మీడియా కథనం పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. ఆ దేశంలో 'కార్పొరేట్ వైరం' కారణంగానే ఈ ఆరోపణలు చేసి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. సాయుధ దళాలను బలహీనం చేసేందుకు కాంగ్రెస్ యత్నిస్తున్నదని మండిపడ్డారు. బాలాకోట్ దాడుల సమయంలోనే రాఫెల్ వాయుసేనకు అంది ఉండే, దాడులు చేసేందుకు సరిహద్దు దాటాల్సిన పని ఉండేది కాదన్నారు.రాఫెల్ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించడంతోపాటు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ.. రాఫెల్ ఒప్పందంలో అక్రమాలు జరిగాయని తాము ముందు నుంచీ చేస్తున్న ఆరోపణలు నిజమేనని ఫ్రెంచ్ మీడియా కథనం రుజువు చేసిందని పేర్కొన్నారు. దసాల్ట్ కంపెనీ ఆ కమిషన్‌ను 'వినియోగదారులకు బహుమతి'గా పేర్కొనడం విడ్డూరమన్నారు. అయితే రక్షణ ఒప్పందంలో ఎలాంటి మధ్యవర్తిగానీ, కమిషన్‌గానీ ఉండకూడదని నిబంధనలు స్పష్టంచేస్తున్నాయన్నారు.

# టీడీపీ నేతలకు అగ్ని పరీక్షే..!

నెల్లూరు, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:తిరుపతి ఉప ఎన్నిక నోటిఫికేషన్ రావడంతోనే టీడీపీకి అష్టకష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే అనేకానేక సమస్యలతో విలవిల్లాడుతోన్న టీడీపీకి ఇప్పుడు తిరుపతి ఉప ఎన్నికల వేళ ఇవి మరింత పెరిగిపోతున్నాయి. అధికార వైసీపీ వరుస విజయాలతో మాంచి దూకుడు మీద ఉంది. ఇక జగన్ తిరుపతి ఉప ఎన్నిక కోసమే ఏకంగా పది మంది మంత్రులకు బాధ్యతలు ఇవ్వడంతో పాటు వీరిని సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి పెద్దిరెడ్డికి, టీటీడీ చైర్మన్ వైవి. సుబ్బారెడ్డికి అప్పగించారు. ఇటు టీడీపీ నేతలను సమన్వయం చేసే బాధ్యతను చంద్రబాబు నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీద పెట్టారు. చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డికి సైతం ఇక్కడ బాధ్యతలు చూడమని చెప్పినా ఆయన ఇక్కడ పని చేసేందుకు అంత ఆసక్తిగాను లేరు? పైగా ఈ పార్లమెంటు పరిధిలో ఆయనకు ఏ మాత్రం పట్టులేదు. ఆయన నియోజకవర్గం రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉంది. అందుకే చిత్తూరు, తిరుపతి పార్లమెంటు స్థానాల రాజకీయాలు, నేతలతో ఆయనకు కాస్త గ్యాప్ ఎక్కువే. చంద్రబాబు చెప్పిందే తడవుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తిరుపతి ఉప ఎన్నిక కోసం యాక్టివ్ అయ్యారు. నేతలను కలుస్తూ సమావేశాలు పెడుతున్నారు. అయితే ఆయన్ను రెండు జిల్లాల పరిధిలో ఉన్న నేతలు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు కదా.. లైట్ తీస్కొంటున్నారు. ఇదే అదనుగా పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో గ్రూపు రాజకీయాలు తెరమీదకు వస్తున్నాయి. తాము ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పట్టించుకోని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్టీ అధిష్టానం ఇప్పుడు వచ్చి బుజ్జగింపులు చేస్తే మేం వినాలా ? అని వారంతా లైట్ తీస్కొంటున్నారు. ఇంకా చెప్పాలంటే సోమిరెడ్డి సొంత నియోజకవర్గం సర్వేపల్లిలోనే ఆయనకు వ్యతిరేక వర్గం గట్టిగా ఉంది. ఇప్పటికే ఐదుసార్లు ఆయన ఓడిపోయినా భరిస్తూ వచ్చామని.. నియోజకవర్గంలో తమను ఎదగనీయలేదు సరికదా ? కనీసం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా ఉండి కూడా ఇబ్బంది పెట్టారని వారు వాపోతున్నారు. పార్లమెంటు నియోజకవర్గ కేంద్రమైన తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను వెంటనే తప్పించేసి.. ఆ ఫ్యామిలీకి కాకుండా మరో నేతకు బాధ్యతలు ఇవ్వాలని అక్కడ నేతలు కోరుతున్నారు. ఆమె ఒంటెత్తు పోకడల వల్లే పార్టీకి చాలా మంది నేతలు దూరమయ్యారని అక్కడ నేతలు చెపుతున్నారు. ఇక ఎస్సీ నియోజకవర్గం అయిన సత్యవేడులో జేడీ రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే హేమలత వర్గీయుల మధ్య వివాదం మామూలుగా లేదు. వారిద్దరికి ఎంత మంది పార్టీ పెద్దలు వచ్చినా సర్దిచెప్పలేకపోతున్నారు. ఇక మాజీ మంత్రి బొజ్జల నియోజకవర్గం శ్రీకాళహస్తిలో టీడీపీ ఉనికి నామరూపాల్లేకుండా పోతోంది. అక్కడ ఆ పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి కార్యకర్తలకు అందుబాటులో ఉండడం లేదు సరికదా ? ఆ ఫ్యామిలీయే ఎక్కువుగా హైదరాబాద్‌కు పరిమితమవుతోంది. ఇక సూళ్లూరుపేట, గూడురులో ఉన్నన్ని గొడవలు ఏ నియోజకవర్గంలోనూ లేవనే చెప్పాలి. వీటిని సరిదిద్దకుండా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చిన్నా చితకా నాయకులను, తనతో పాటు ఉండే ఐదారుగురు నేతలను వెంటేసుకుని ఉప ఎన్నిక బాస్ నేనే అంటూ హడావిడి చేయడంపై పార్టీ అభ్యర్థి పనబాక లక్ష్మి సైతం అసహనంతోనే ఉన్నారట. పనబాక గతంలో నెల్లూరు నుంచి కాంగ్రెస్ తరపున ఎంపీగా పలుమార్లు గెలిచారు. ఆమెకు ఇప్పటికీ అక్కడ ఓ అనుచరగణం ఉంది. వారిని కూడా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఏమాత్రం పట్టించుకోకపోవడంతో తిరుపతి ఉప ఎన్నికకు ముందే సోమిరెడ్డి పార్టీని ముంచేస్తారనే పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికే బాబు ఆయనకు చాలా ఛాన్సులు ఇచ్చారు. ఈ ఫైనల్ ఛాన్సును కూడా ఆయన యూజ్ చేసుకోలేకపోతే నెక్ట్స్ టైం ఆయనకు పార్టీలో ప్రయార్టీ ఉండదనే పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ టైంలో కూడా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందరు నేతలను సమన్వయం చేసుకోలేకపోతున్నారే అన్న బాధ నెల్లూరు పార్టీ నేతల్లో ఉంది.

## ఆంధ్ర ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా మొండితోక రిషిత





నరసరావుపేట,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్ర ఎమ్మార్పీఎస్ నరసరావుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా మొండితోక రిషిత నియమించినట్లు ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి మాదిగ తెలిపారు. బుధవారం విజయ రెసిడెన్సి లో ఆంధ్ర ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితు ల పై దాడులు జరుగుతున్నాయని వాటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మహిళా అధ్యక్షురాలు రిషిత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మహిళలకు అండగా ఉంటామని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ బలోపేతం చేస్తానని ఆమె తెలిపారు .ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాలవ రవికి రిషిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో కోస్తా ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు వంటరి విజయమ్మ, రోహిణి, బెంజిమెన్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# రెబల్స్ పై ఉక్కుపాదం



బెంగళూర్, ఏప్రిల్ 7, :యడ్యూరప్ప కసిగా ఉన్నారు. తనపైన, కుటుంబ సభ్యులపైన ఆరోపణలు చేస్తున్న పార్టీ నేతలను వదలిపెట్ట కూడదని యడ్యూరప్ప భావిస్తున్నారు. గత కొంతకాలంగా యడ్యూరప్పకు వ్యతిరేకంగా బీజేపీలో అసమ్మతి తలెత్తిన సంగతి తెలిసిందే. అయితే ఈ అసమ్మతి నేతల వెనక కేంద్రం పెద్దల హస్తం ఉందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే బసవగౌడ పాటిల్ యత్నాళ్ పదే పదే యడ్యూరప్ప పై విమర్శలు చేస్తున్నారు. యడ్యూరప్పకు ఆయన కొరకరాని కొయ్యగా మారారు. నిజానికి యడ్యూరప్ప అధికారంలోకి వచ్చిన నాటి నుంచే అసమ్మతి బయలుదేరింది. కాంగ్రెస్ కు రాజీనామా చేసి వచ్చిన ఎమ్మెల్యేలకు తిరిగి ఉప ఎన్నికల్లో టిక్కెట్లు కేటాయించడంతోనే రగడ మొదలయింది. ఇక మూడుసార్లు జరిగిన మంత్రివర్గ విస్తరణలోనూ అసలైన బీజేపీనేతలకు అన్యాయం జరిగిందని, ఇతర పార్టీల నుంచి వచ్చే నేతలకు యడ్యూరప్ప పెద్ద పీట వేస్తున్నారన్న విమర్శలు పార్టీ నుంచే విన్పించాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నళినీకుమార్ కటీల్ సయితం యడ్యూరప్ప తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అప్పటి నుంచే అసమ్మతి నేతలు జట్టు కట్టి యడ్యూరప్పకు వ్యతిరేకంగా సమావేశాలు ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. ఇక బసవగౌడ పాటిల్ యత్నాల్ అయితే యడ్యూరప్ప కుటుంబంపైనే ధ్వజమెత్తుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ నిలదీస్తున్నారు. యడ్యూరప్ప కుమారుడు రాజ్యాంగేతర శక్తిగా మారారని ఆయన చేసిన విమర్శలు యడ్యూరప్పను ఇబ్బందిలో పడేశాయి. నేపథ్యంలోనే యడ్యూరప్ప కుమారుడు విజయేంద్రకు అసెంబ్లీ టిక్కెట్ దక్కలేదంటున్నారు. దీంతో యడ్యూరప్ప ఇటీవల బసవగౌ పాటిల్ యత్నాల్ పై చర్యలు తీసుకోవాల్సిందేనని అధినాయకత్వం వద్ద పట్టుబడుతూ వస్తున్నారు. కానీ అక్కడి నుంచి కూడా ఎటువంటి స్పందన లేకపోవడం బసవగౌడ పాటిల్ యత్నాల్ ఏమాత్రం తగ్గకపోవడంతో తన వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతో ఫిర్యాదు చేయించారు. దాదాపు 30 మంది ఎమ్మెల్యేలు బసవగౌడ పాటిల్ యత్నాల్ పై చర్యలు తీసుకోవాలని అధిష్టానాన్ని కోరారు. లేకుంటే పార్టీకి రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. మొత్తం మీద తన వ్యతిరేక శక్తులను కట్టడి చేయాలని యడ్యూరప్ప స్వయంగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. కానీ బసవగౌడ పాటిల్ యత్నాల్ పై అధినాయకత్వం చర్యలు తీసుకోవడం కష్టమేనంటున్నారు.

# ఇక అన్నీ విశాఖకనా



విశాఖపట్టణం, ఏప్రిల్ 7, :ఏపీలో మూడు రాజధానుల కథ ఎంత అలజడి సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఒక చలికాలపు వేళ అసెంబ్లీ చివరి సమావేశాల్లో జగన్ ఏపీకి మూడు రాజధానులు అంటూ మాట్లాడి అగ్గిని రాజేసిన కథను ఎవరు మరచిపోగలరు. అది ఇప్పటికీ చిచ్చులాగే ఉంది. అయితే గతంలో పోలిస్తే ఏపీలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. చంద్రబాబు అమరావతి డిమాండ్ ని జగన్ స్థానిక ఎన్నికల్లో తిరస్కరించారని వైసీపీ గట్టిగా భావిస్తోంది. దాంతో తనదైన శైలిలో రాజధానుల వ్యవహారానికి ముగింపు పాడాలని అనుకుంటోంది. మూడు రాజధానులు ఏంటి, అన్నీ ఒక్క చోట ఉంటేనే పాలన బాగా సాగుతుంది. రాజధానులను ముక్కలు చేయడం తుగ్లక్ నిర్ణయం అంటూ టీడీపీ సహా అన్ని రాజకీయ పార్టీలు విమర్శించిన సంగతి తెలిసిందే. అదే విధంగా మేధావులు, విద్యావంతులు కూడా ఏపీ లాంటి ఆర్ధికంగా చితికిన రాష్ట్రానికి మూడు రాజధానులు అన్నది గుది బండగా కూడా పేర్కొన్నారు. ఇలా మాట్లాడిన అందరి మాటల్లో కూడా నిజం ఉంది. కేవలం పదమూడు జిల్లాల ఏపీకి మూడు రాజధానులు ఎందుకు అన్న ప్రశ్న కూడా పెద్దల నుంచి వస్తున్న వేళ జగన్ లో కొత్త ఆలోచనలు ఇపుడు పుట్టుకు వస్తున్నాయా లేక అవే అసలైన ఆలోచనలా అన్న సందేహాలు కూడా కలుగుతున్నాయి.విశాఖ ఇపుడు ఏపీలో పెద్ద నగరం, అన్ని రకాలుగా వనరులు ఉన్న సిటీ. రెడీ మేడ్ గా రాజధానిగా మార్చుకోవచ్చు. మొదటి నుంచి వైసీపీ ఇదే చెబుతూ విశాఖకు తరలిపోవాలనుకుంటోంది. ఇక ఏపీలో రెండేళ్ళ పాలనకు దగ్గర పడుతున్నా కూడా జగన్ ని మెచ్చి మరీ మునిసిపాలిటీలలో సహా బ్రహ్మరథం పట్టడంతో విశాఖ మీద మోజు మరింతగా పెరిగిపోతోందిట. దాంతో విశాఖనే శాశ్వత రాజధానిగా, ఏకైక రాజధానిగా ఎందుకు చేయరాదు అన్న చర్చ కూడా సాగుతోంది అంటున్నారు.రాజధాని అనగానే విశాఖ మీద వైసీపీ ఫోకస్ బాగా పెరిగింది. ఉత్తరాంధ్రా జిల్లాలకు పెద్ద దిక్కుగా ఉన్న కేజీహెచ్ కి ఏకంగా ఆరు వందల కోట్ల రూపాయలను జగన్ తాజాగా మంజూరు చేశారు. అలాగే విమ్స్ కి మరో 250 కోట్లు, ఘోషాసుపత్రికి వంద కోట్లు కేటాయించారు. అనకాపల్లిలో వైద్య కళాశాల కోసం కూడా 500 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇది విశాఖ వైద్య చరిత్రలో ఎన్నడూ చూడని వ్యవహారమే అంటున్నారు. అంతే కాకుండా విశాఖ నుంచి భోగాపురం వరకూ బీచ్ కారిడార్ ని అభివృద్ధి చేయాలనుకోవడం, విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి భోగాపురం వరకూ ఆరు లైన్ల రోడ్లకు ప్రతిపాదించడం, టూరిజం సర్క్యూట్ గా మెగా సిటీని డెవలప్ చేయాలనుకోవడం, మెట్రో రైల్ ప్రాజెక్ట్ కి ఊపిరి పోయడం వంటివి చూస్తూంటే రానున్న రోజుల్లో విశాఖే ఏపీకి ఏకైక రాజధాని అన్నా ఆశ్చర్యం లేదంటున్నారు. కర్నూల్ లో హైకోర్టు, అమరావతిలో అసెంబ్లీ అని ప్రతిపాదించినా జగన్ మరోసారి గెలిస్తే మాత్రం అమరావతి అసెంబ్లీ కూడా విశాఖకు షిఫ్ట్ అయినా కావచ్చు అన్నది విశ్లేషణగా ఉంది.



# కర్నూలు కోటాలో శిల్పా ఫ్యామిలీకి బెర్త్

కర్నూలు, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:కర్నూలులో శిల్పా కుటుంబానికి ఒక ప్రత్యేకత ఉంది. భూమా కుటుంబానికి వ్యతిరేకంగా పార్టీలు మారుతూ వస్తున్న శిల్పా ఫ్యామిలీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తమ సత్తాను మరోసారి చాటనుంది. ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో నంద్యాల, ఆత్మకూరు నియోజకవర్గాల నుంచి శిల్పా కుటుంబ సభ్యులు విజయం సాధించారు. శిల్పా చక్రపాణిరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం నుంచి, నంద్యాల నుంచి శిల్పా మోహన్ రెడ్డి కుమారుడు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విజయం సాధించారు.మరి కొద్ది నెలల్లో మంత్రి వర్గం విస్తరణ ఉన్న నేపథ్యంలో శిల్పా కుటుంబంలో ఒకరికి మంత్రి పదవి గ్యారంటీ అని అంటున్నారు. శిల్పా మోహన్ రెడ్డి తన వారసుడికి నంద్యాల పగ్గాలు అప్పగించి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. శిల్పా రవిచంద్రారెడ్డి యువకుడు కావడంతో ఆయనకు ఛాన్స్ లేదు. అయితే నంద్యాల నియోజకవర్గంలో ఇప్పటికే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను వైసీపీ ఖాతాలో వేయగలిగారు. మున్సిపాలిటీల్లోనూ తనదే పైచేయి ఉండేలా చూసుకున్నారు.ఇక ఆత్మకూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శిల్పా చక్రపాణిరెడ్డి పంచాయతీ ఎన్నికలలో దాదాపు క్లీన్ స్వీప్ చేశారు. ఇక మున్సిపల్ ఎన్నికల్లోనూ తన సత్తా చూపేందుకు ప్రయత్నాలు చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో 27 వార్డులుండగా గతంలో టీడీపీ తరుపున 24 మంది నామినేషన్లు వేశారు. వీరిలో దాదాపు 15 మంది వరకూ టీడీపీలో చేరిపోయినట్లే. దీంతో ఇక్కడ మున్సిపాలిటీ వైసీపీ పరంఅయింది. బీజేపీ అభ్యర్థులు బరిలో ఉండటంతో ఎన్నిక జరుగతుంది తప్ప ఇక్కడ పోటీ నామమాత్రమే అని చెప్పాలి.దీంతో శిల్పా చక్రపాణిరెడ్డికి ఈసారి విస్తరణలో మంత్రి పదవి ఖాయమంటున్నారు. ఇప్పటికే కర్నూలు జిల్లా నుంచి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఉన్నారు. మరో రెడ్డి సామాజికవర్గానికి ఛాన్స్ లేదని చెబుతున్నా శిల్పా కుటుంబానికి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతోనే జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. శిల్పా చక్రపాణిరెడ్డి తనకు ఉన్న ఐదేళ్ల ఎమ్మెల్సీ పదవి కాలాన్ని కూడా వదిలేసుకుని వచ్చి వైసీపీలో చేరడంతో ఆయనకు ఖచ్చితంగా జగన్ ప్రాధాన్యత ఇవ్వనున్నారని చెబుతున్నారు. మొత్తం మీద కర్నూలు జిల్లాలో శిల్పా కుటుంబం మరోసారి రాజకీయంగా ఉన్నత పదవులు అందుకునే అవకాశముంటుందంటున్నారు.

# పవన్ ముందుకు మూడు... వెనుకకు ఆరు..!



విజయవాడ, ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:మాజం పట్ల అతను వ్యక్తం చేసే ఆవేదన సినిమాటిక్ గా అనిపిస్తుంది. కానీ లోతుల్లోకి తొంగి చూస్తే ఏదో చేయాలనే తపన కనిపిస్తుంది. ఆలోచన, ఆవేశం ఉంటే సరిపోదు. అందుకు సరైన మార్గం ఏమిటి? లక్ష్య సాధనకు నవంకరార్చుకోవాల్సిన ఆయుంధాలేవింటి ? అనుసరించాల్సిన విధి విధానాలేమిటన్నది ముఖ్యం. అక్కడే పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కు క్లారిటీ లోపించింది. సాధారణంగా సినిమా తారలు ఊహాలోకంలో విహరిస్తూ ఉంటారు. ప్రజలు తామేం చెబితే అదే వింటారనే భావనలో, భ్రమలో బతికేస్తూ ఉంటారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడి వంటి హేమాహేమిలు రంగంలో ఉన్న దశలో పాలిటిక్స్ లో కి ఎంట్రన్స్ ఇచ్చి బొప్పి కట్టించుకుని ఎగ్జిట్ అయిపోయారు మెగాస్టార్. తనను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఊహించుకుని రాజకీయాల్లోకి దిగడమే ఆయన చేసిన పొరపాటు. సుదీర్ఘకాలం పోరాటానికి సిద్ధమై ఉంటే మరో ఎన్నికల నాటికే ఫలితం వచ్చి ఉండేది. ఇప్పుడు అతని సోదరుడు పవన్ కల్యాణ్ సైతం స్ట్రగుల్ అవుతున్నారు. వెనక్కి పోనని ఇప్పటికే తన అభిమానులకు , ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ గమ్యం ఏమిటనే ప్రశ్నకు, మార్పు ఏనాటికనే సందేహానికి సమాధానం దొరకడం లేదు. సినిమాలతో పోలిస్తే రాజకీయం వైవిధ్య భరితమైనది. ఫ్లాఫ్, హిట్ ఒక్కరోజులో తేలిపోయే వ్యవహారం కాదు. అనేక అంశాలు ముడిపడి ఉంటాయి. పాత తరాల్లో స్వచ్ఛమైన రాజకీయాలు ఉండేవని చెబుతుంటారు. మేదావి, రాజ్యాంగ రూపకర్త అయిన అంబేద్కర్ ను ఆనాటి తరాలే ఓడించేశాయి. అందువల్ల రాజకీయ గణాంకాలు వేరు. సామ్యవాద సిద్ధాంతాలు ప్రబోధించడం ద్వారానూ, నీతులు చెప్పడం ద్వారానూ పాలిటిక్స్ ను మలుపు తిప్పే అవకాశాలు లేవు. అవి కేవలం ప్రజలకు , మీడియాకు తాము మంచి వాళ్లమని చెప్పుకోవడానికే ఉపయోగపడతాయి. మిగిలిన సినీ హీరోలతో పోలిస్తే పవన్ కల్యాణ్ వైవిధ్యభరితమైన వ్యక్తిత్వం కలిగిన వారనడంలో ఎటువంటి సందేహం లేదు. తనకున్న క్రేజ్ దృష్ట్యా వాణిజ్య ప్రకటనల్లో నటించి వందల కోట్ల రూపాయలు ఆర్జించే అవకాశం అతనికి ఉంది. సినిమాల కంటే అదే ఎక్కువ ఆదాయం. సినీ రంగానికి చెందిన ఇతర వాణిజ్యాల్లోనూ ప్రవేశించవచ్చు. కానీ వాటిని వదులుకుని రాజకీయాలను తన ప్రవృత్తిగా మార్చుకొన్నారు. పాప్యులారిటీ ఉన్న నాయకుడు ప్రశ్నిస్తే అధికారంలో ఉన్న నేతలు ఉలికిపడతారు. పవన్ కల్యాణ్ అందుకు చెక్ పాయింట్ గా ఉపయోగపడతారు. నిజానికి రాజకీయాల్లో ఉన్నవాళ్లందరూ విలన్లు కాదు. చాలావరకూ ఆర్థికంగా సెటిల్ అయిన వారే. కేవలం సంపాదించుకోవడానికే రారు. సమాజంలో హోదా, అధికారం కోసం ఎక్కువ మంది పాలిటిక్స్ ను ఎంచుకుంటారు. పవన్ కల్యాణ్ వంటి వారు ఇందుకు మరొక కోణం. సమాజంలో ఇప్పటికే కావాల్సినంత గుర్తింపు ఉంది. ఇంకేదో తనవంతు చేయాలనే తపనతోనే ఆయన వచ్చారనుకోవచ్చు. కానీ ఈవిషయంలో సఫలీక్రుతం కావాలంటే ప్రతి అడుగు ఆచితూచి వేయాలి. ప్రతి ఎత్తుగడలోనూ స్పష్టత ఉండాలి. సమాజంలో ప్రజలు గతంలో తరహాలో ఆలోచించడం లేదు. ఏ పార్టీ అయినా ఒకటే అనే అవగాహనతో ఉన్నారు. ఓట్లకు నోట్లు మొదలు, స్కీముల వరకూ తమకు ఏమి దక్కుతుందనే ఆలోచన చేస్తున్నారు. దీర్ఘకాలిక అంశాలపై దృష్టి పెట్టడం లేదు. కులం, మతం ప్రధాన అంశాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ వంటి సెమీ పాలిటిషియన్స్ కు ఓటింగు పెరగదు.

సీజన్ డ్ రాజకీయాల్లో ఉంటూ సీరియస్ గా ప్రయత్నం చేయగలిగితేనే రాణింపు సాధ్యమవుతుంది. ఆశయానికి, వాస్తవానికి మధ్య చాలా అగాధం ఉంటుంది. పార్టీని నడపడం చాలా పెద్ద వ్యయంతో కూడిన అంశం. దీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు సైతం ఒకటిరెండు సార్లు పవర్ లోకి రాకపోతే పైసల కోసం అల్లాడిపోతుంటాయి. దేశాన్ని ఇంతకాలం పాలించిన కాంగ్రెసు పార్టీ ఏడేళ్ల కాలంలోనే నిధుల లేమిని ఎదుర్కొంటోంది. బీజేపీతో పోల్చుకుంటే విరాళాలు నాలుగోవంతుకు పడిపోయాయి. అటువంటిది పవన్ కల్యాణ్ పార్టీని ఎలా ముందుకు తీసుకెళతారంటే జనసేన ద్వితీయశ్రేణి నాయకత్వం వద్ద సమాధానం దొరకడం లేదు. పార్టీకి ఒక వ్యవస్థాగతమైన రూపం, కార్యశ్రేణులు, క్షేత్రస్థాయి సమన్వయం ఏర్పాటు కావాలి. ప్రజలతో అనుసంధానమవ్వాలి. అది జరగకుండా పార్టీ దీర్ఘకాలం మనుగడ సాగించలేదు. తన సొంత నిధులతో పార్టీని పోషిస్తానని పవన్ భావిస్తే అది అమాయకత్వమే అవుతుంది.సైద్ధాంతికంగా పవన్ కల్యాణ్ వామపక్ష భావాలను నిరంతరం ప్రకటిస్తూ ఉంటారు. 2014లో దేశంలో మార్పు కోసం అంటూ ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ వచ్చినప్పుడు బాగా కనెక్టు అయినవారిలో పవన్ కూడా ఒకరు. కానీ సైద్ధాంతికంగా వారి అజెండాతో ఏకీభవించలేకపోయారు. పైపెచ్చు ఆంధ్రప్రదేశ్ విషయంలో కేంద్రం వైఖరి నచ్చలేదు. విభేదించి బయటకు వచ్చేశారు. తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగని చంద్రబాబు నాయుడితో కలిసి రాజకీయ ప్రస్థానం కొనసాగించే పరిస్థితులు లేవు. టీడీపీ పట్ల అప్పటికే ప్రజల్లో తీవ్రమైన వైముఖ్యం నెలకొని ఉంది. ఈ పరిస్థితుల్లో వామపక్షాలతో జట్టుకట్టి వైఫల్యాన్ని మూటగట్టుకున్నారు. ఎటువంటి సైద్ధాంతిక భూమిక లేకుండానే మళ్లీ బీజేపీ గూటికి చేరారు. ఇదంతా పవన్ అవాయుకత్వానికి , అయోమయానికి అద్దం పడుతోంది. నాయకులు తమ వ్యూహాల్లో బాగంగా ఎవరితోనైనా జట్టు కట్టవచ్చు. కానీ తన మనసులో, ఆలోచనలో ఒక స్పష్టతతో ఆ నిర్ణయం తీసుకోవాలి. చంద్రబాబు నాయుడు బీజేపీతో కలిసినా , విభేదించినా రాజకీయ పరమైన కోణం, ఎత్తుగడ దాగి ఉంటాయి. అటువంటి అవగాహన లేకపోవడంతో పవన్ దెబ్బతింటున్నారు. పెద్ద పార్టీలు వాడుకుని వదిలేసేందుకు తనంతతాను వీలు కల్పిస్తున్నారు. ఏపీలో జనసేన మూడో పెద్ద పార్టీ. పక్కా వ్యూహంతో కదిలితే భవిష్యత్తులో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగే చాన్సులున్న పార్టీ. ఆ దిశలో అడుగులు వేసుకుంటూ వెళితేనే ఫలితం ఉంటుంది. ఎవరో ఒకరికి పవన్ ఉపయోగపడుతున్నాడనే భావన ప్రజల్లో నెలకొంటే సొంత అస్తిత్వం కోల్పోతారు. పవర్ లోకి వచ్చే చాన్సు లేదనే ముద్ర పడితే ప్రజామద్దతు అంత సులభంగా లభించదు.

# కామినేని శ్రీనివాస్ దారెటు...?



విజయవాడ,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:మాజీ మంత్రి, బీజేపీ కీలక నాయకుడు? కామినేని శ్రీనివాస్.. ఇప్పుడు ఎక్కడ ఉన్నారు ? ఏం చేస్తున్నారు ? అన్న ప్రశ్నకు ఆన్సర్ మాత్రం కానరావడం లేదు. 2014 ఎన్నికల్లో కృష్ణాజిల్లా కైకలూరు నియోజకవర్గం నుంచి విజయం సాధించిన కామినేని శ్రీనివాస్ చంద్రబాబు హయాంలో మంత్రిగా కూడా చక్రం తిప్పారు. పేరుకు మాత్రమే ఆయన బీజేపీ మంత్రి అయినా ఆయన మనసంతా టీడీపీలోనే ఉండేదన్నది వాస్తవం. ఎందుకంటే టీడీపీ వ్యవస్థాపక సభ్యుల్లో ఆయన కూడా ఒకరు. అటు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు కూడా ఆయన ప్రియమైన శిష్యుడు. బాబు ? వెంకయ్యకు ప్రియమైన నేత కావడంతో కామినేని శ్రీనివాస్ 2014లో మంత్రి పదవి దక్కించుకున్నా? తర్వాత కాలంలో బీజేపీ–టీడీపీల పొత్తుకు బీటలు పడడంతో పదవిని త్యాగం చేశారు. ఇక, గత ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించి.. సంచలనం రేపారు. ఈ క్రమంలోనే కొన్నాళ్ళుగా ఆయన ఊసు ఎక్కడా వినిపించడం లేదు.వాస్తవానికి ప్రస్తుతం బీజేపీని గాడిన పెట్టేందుకు పార్టీ నాయకులు శాయుశక్తులా ప్రయత్నం చేస్తున్నారు. తమకు అవకాశం ఉన్న ప్రతి మార్గంలోనూ పార్టీని డెవలప్ చేసేందుకు కృషి చేస్తున్నారు. ఏపీలో ఎవరు పార్టీలోకి వచ్చేసినా జాతీయ నాయకత్వం కండువాలు కప్పేస్తోంది. ఏపీలో ఎంత మంది నేతలు పార్టీలో జాయిన్ అయినా ఆ రోజు తప్ప తర్వాత కనపడడం లేదు. సుజనా చౌదరి, సీఎం. రమేష్, టీజీ. వెంకటేష్ లాంటి వాళ్లకే దిక్కూ దివాణం లేదు. కామినేని శ్రీనివాస్ని జనాలు మర్చిపోయారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర చీఫ్ సోము వీర్రాజు మాత్రం కామినేని లాంటి వాళ్ల సలహాలు, సూచనలు పార్టీకి అవసరం అని చెప్పారు.అప్పట్లో కమ్మ సామాజిక వర్గానికి అత్యంత దగ్గరగా ఉంటూ కామినేని శ్రీనివాస్ వారికి సానుకూలంగా ఉన్నారనే వాదన వినిపించేది. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కూడా టీడీపీలో ఉన్న తన వర్గం వారికే ఎక్కువ పనులు చేసిపెడుతూ సొంత పార్టీలో ఇతర కులస్తులను కూడా పట్టించుకోలేదన్న అపవాదు పార్టీ నేతల్లోనే ఉంది. అందుకే ఆయనపై లెక్కలేనన్ని కంప్లెంట్లు పైకి వెళ్లడంతో ఆయన్ను అధిష్టానం పూర్తిగా మర్చిపోయింది. ఇక ఏపీలో కామినేని శ్రీనివాస్ మాత్రం ఎక్కడా ఎవరికీ దొరకడం లేదు. తరచుగా ఢిల్లీకి వెళ్లే కామినేని శ్రీనివాస్ ఢిల్లీ పెద్దల అపాయింట్మెంట్ ఎప్పుడైనా దొరికితే ఏపీ రాజకీయాలపై ఎప్పటికప్పుడు ఢిల్లీలోని బీజేపీ వర్గాలకు సమాచారం చేరవేస్తున్నారనే టాక్ ఉంది.రాష్ట్ర బీజేపీ నేతల మధ్య ఐక్యత లేదని.. కేవలం ఎవరికి వారు పనిచేసుకుంటున్నారు తప్ప.. ఎవరూ కూడా.. కలివిడిగా ముందుకు సాగడం లేదని కామినేని శ్రీనివాస్ తన మిత్రుల వద్ద పేర్కొన్నట్టు సమాచారం. అయితే.. టీడీపీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన సుజనా చౌదరి వంటి వారితో మాత్రం కామినేని శ్రీనివాస్ సన్నిహితంగా ఉండడం గమనార్హం. మరి ఆయన ఇలానే ఉండిపోతారో.. లేక వచ్చే ఎన్నికల నాటికి యాక్టివ్ అవుతారో చూడాలి. ఏదేమైనా బాబు పాలనలో బీజేపీ మంత్రిగా ఉండి కూడా ఓ వెలుగు వెలిగి.. ఇప్పుడు కేంద్రంలో తమ పార్టీ తిరుగులేని అధికారంలో ఉన్నా ఆయనకు సరైన వేదిక లేకుండా పోయింది.

# తిరుపతిలో టీడీపీకి నిధుల కొరత

తిరుపతి,ఏప్రిల్ 07, ప్రజాపాలన ప్రతినిధి:తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికను చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వైసీపీ మెజారిటీని తగ్గించడమే చంద్రబాబు లక్ష్యం. గెలుపోటముల సంగతి పక్కన పెట్టి వైసీపీకి గతంలో వచ్చిన మెజారిటీ కంటే తగ్గించాలన్నదే చంద్రబాబు లక్ష్యం. అయితే తిరుపతి ఉప ఎన్నికల్లో డబ్బుది కూడా ప్రధాన పాత్ర కానుంది. అధికార పార్టీ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టనుంది. దీంతో చంద్రబాబు నిధుల సమీకరణ బాధ్యతలను వారిద్దరికి అప్పగించారన్న టాక్ పార్టీలో నడుస్తుంది.నిజానికి తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికకు తెలుగుదేశం పార్టీకి నిధుల కొరత ఏమీ లేదు. కేంద్ర పార్టీ వద్ద దండిగా నిధులున్నాయి. అయితే ఓటమి పాలయ్యే ఉప ఎన్నిక కోసం ఖర్చు చేయడానికి చంద్రబాబు ఇష్టపడటం లేదు. అందుకే తిరుపతి ఉప ఎన్నికకు నిధుల సమీకరించాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రధానంగా ఈ బాధ్యతలను నెల్లూరు జల్లాకు చెందిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బీదరవిచంద్ర యాదవ్ లకు అప్పగించినట్లు తెలిసింది.పనబాక లక్ష్మి తనను అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించినప్పుడే ఎన్నికల ఖర్చు తాను భరించలేనని చెప్పారు. ఎన్నికల్లో నిధులన్నీ పార్టీ చూసుకుంటుందంటేనే తాను బరిలో నిలుస్తానని, గత ఎన్నికల్లోనే తాను ఖర్చు చేశానని, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నానని ఆవెు చెప్పారు. అయితే ఎన్నికల ఖర్చు మొత్తం పార్టీ యే పెట్టుకుందని నాడు చంద్రబాబు ఆమె కు భరోసా ఇచ్చారు. ఇప్పటి వరకూ నిధులు ఏవీ విడుదల చేయకపోవడంతోనే పనబాక లక్ష్మి ప్రచారం చేయలేదన్న కామెంట్స్ కూడా విన్పిస్తున్నాయి.దీనికి సంబంధించి చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ లో ఉన్న టీడీపీ సానుభూతిపరులు, పారిశ్రామికవేత్తల నుంచి విరాళాలను సేకరించాలని నిర్ణయించార. ఈ బాధ్యతలను చంద్రబాబు సోమిరెడ్డి, రవిచంద్ర యాదవ్ లకు అప్పగించారు. అయితే నెల్లూరు జిల్లాకు చెందిన నేతలకు తిరుపతి ఎన్నిక బాధ్యతను అప్పగించడాన్ని చిత్తూరు జిల్లా టీడీపీ నేతలు తప్పుపడుతున్నారు. ప్రధానంగా మాజీమంత్రి అమర్ నాథ్ రెడ్డి వంటి వారు గుస్సాగా ఉన్నారని తెలుస్తోంది. మొత్తంమీద చంద్రబాబు తిరుపతి ఎన్నికల్లో టీడీపీ కి ఆర్థిక కష్టాలు లేకుండా సీనియర్ నేతలను రంగంలోకి దించారు.

# తిరుపతి కోసమే బహిష్కరణా..?

తిరుపతి, ఏప్రిల్ 7, :తిరుపతి ఉప ఎన్నికల్లో ప్రచారం జోరందుకుంది. ప్రధాన రాజకీయ పక్షాలన్ని పోటాపోటిగా ప్రచారం చేస్తున్నాయి. ఇదే సమయంలో వచ్చిన పరిషత్ ఎన్నికలను బహిష్కరించింది టీడీపీ. దీని పై పార్టీలో పెద్ద గందరగోళమే జరిగింది. ఉప ఎన్నిక వేళ ఈ నిర్ణయం పార్టీకి ఎలా ఉపయోగం అన్న చర్చ సైతం పార్టీలో నడిచింది. ఎన్నికల్లో పోటికి జంకారన్న ప్రచారం ఉప ఎన్నిక పై పడితే మరింత నష్టపోతామని సైతం నాయకులు వాదించారు. అయితే ఈ నిర్ణయంతో లాభం కూడా ఉందని టీడీపీలో మరో వర్గం అభిప్రాయపడుతుంది.పరిషత్ ఎన్నికల బహిష్కరణ పై నిర్ణయం తీసుకునే సమయంలోనే పోలిట్ బ్యూరోలో తిరుపతి ఉప ఎన్నిక లాభనష్టాల పై సైతం చర్చ జరిగిందట. ఈ వాదనలన్ని పరిగణలోకి తీసుకునే బహిష్కరణ నిర్ణయం తీసుకున్నారట టీడీపీ అధినేత చంద్రబాబు. ఎన్నికల్లో బయపడి వెనకడుగు వేశారని వైసీపీ ఎంత గేళి చేసిన పార్టీ అధినేత లెక్కలు వేరే ఉన్నాయన్న చర్చ తెలుగు తమ్ముళ్లలో నడుస్తుంది. బహిష్కరణ నిర్ణయం వెనుక తిరుపతి ఎన్నికల ఎఫెక్ట్ కూడా ఒక భాగమని తెలుస్తుంది.ఇప్పుడున్న పరిస్థితుల్లో తిరుపతి లోక్ సభలోని నెల్లూరు పరిధిలోకి వచ్చే అసెంబ్లీ సెగ్మెంట్లలో గానీ తిరుపతి పరిధిలోకి వచ్చే రెండు అసెంబ్లీల్లో గాని స్థానిక ఎన్నికల్లో అనుకూలంగా ఫలితం వచ్చే అవకాశం లేదనే చెప్పాలి. ఉపఎన్నిక కు ముందు రిజల్ట్ వచ్చే ఈ ఎన్నికల్లో పాల్గొనడం వల్ల పెద్ద లాభం లేకపోగా, ఉప ఎన్నికలో మరింత నష్టం జరిగే అవకాశం ఉందని పార్టీ నేతలు చెపుతున్నారు. పోటీలో ఉండి ఓడిపోతే కుదేలైన పార్టీ కేడర్ మళ్లీ వారంలో జరిగే ఉప ఎన్నికల్లో అంత గట్టిగా పని చేసే అవకాశం కూడా ఉండదనేది టిడిపి లెక్క.పరిషత్ ఎన్నికలు జరిగితే అన్ని స్థానాల్లో ఎలాగు అధికార వైసీపీ గెలుస్తుంది. ఆ తర్వాత ఉప ఎన్నిక జరిగే ప్రాంతంలో మాత్రం తమకు ఓటు వేయమని అభ్యర్ధించవచ్చని టీడీపీ నేతల కొత్త ఆలోచనగా చెప్పుకుంటున్నారు. మొన్ననే వైసీపీకి వేశారు కాబట్టి.. ఈ ఓటు మాకు వెయ్యండి అని చివరి ఐదు రోజులు ప్రచారం చేస్తాం అంటున్నారట స్థానిక టిడిపి నేతలు. దీని ద్వారా ఉప ఎన్నిక జరిగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిష్కరణ నిర్ణయం కొంత మేర లాభిస్తుందని లెక్కలేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఈ ఈక్వేషన్ ఎంత వరకు ఫలిస్తుందో?బహిష్కరణ మేలు చేస్తుందో లేక తిరగబెడుతుదో చూడాలి

# ఆచార్య ఆలయంలో నీలాంబరి పెత్తనం?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఆచార్యలో నీలాంబరి తరహా పాత్ర ఉందా? అందులో రమ్యకృష్ణ నటిస్తున్నారా? అంటే.. దానికి సరైన ఆన్సర్ ఇదే.ఆచార్యలో నీలాంబరి అనే పాత్ర ఉంది. అయితే అందులో నటిస్తోంది రమ్యకృష్ణ కాదు. ఆ పాత్రలో పూజా హెగ్డే కనిపిస్తుంది. అది కూడా చరణ్ సరసన అతిథిగా మెరుస్తుంది అంతే. తను ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లో మెరుపులా కొన్ని సన్నివేశాల్లో మెరిసి మాయమవుతుందని కథనాలొస్తున్నాయి.అసలింతకీ ఎవరీ నీలాంబరి..? ఆచార్యలో ఏం చేస్తుంటుంది? అంటే.. తనో గిరిజన మహిళ. ఉద్యమస్ఫూర్తి పోరాటాలతో నిండి ఉండే రామ్ చరణ్ ని అనుసరించే ఒక అందమైన గిరిజన యువతి అని తెలిసింది. ఇక నీలాంబరి అనగానే నరసింహా సినిమాలో రజనీతో పోటీపడి నటించిన రమ్యకృష్ణ ఆడియెన్ కి గుర్తుకొస్తుంది. అలాంటప్పుడు పూజా పాత్రను పరిమితంగా చూపిస్తే మహిళాభిమానుల హృదయాలు గాయపడతాయేమో? మే 13 న విడుదలవుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి.



# అఖిల్ మూవీకి ఇంటరెస్టింగ్ టైటిల్..!




టాలీవుడ్ యువహీరో అక్కినేని అఖిల్ ప్రస్తుతం తన తదుపరి సినిమా గురించి సన్నద్ధం అవుతున్నాడు. ఇటీవలే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా కంప్లీట్ చేసాడు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో అఖిల్ బ్యాచిలర్ కుర్రాడిగా అలరించనున్నాడు. ఆ సినిమా త్వరలోనే విడుదల కానుండగా.. అఖిల్ 5వ సినిమాను పట్టాలెక్కించే పనిలో పడ్డాడు. ఇప్పటివరకు అఖిల్ కెరీర్ పరంగా ఒక్క హిట్ కూడా అందుకోలేకపోయాడు. మరి ఎలిజిబుల్ బ్యాచిలర్ గా అయినా ఫస్ట్ హిట్ అందుకుంటాడని అంతా భావిస్తున్నారు. నిజానికి అఖిల్ తో అక్కినేని ఫ్యామిలీ మొత్తం బ్యాచిలర్ మూవీ పై భారీ ఆశలే పెట్టుకున్నారు. ఇదిలా ఉండగా.. రేపు ఏప్రిల్ 8న అఖిల్ కొత్త సినిమా పోస్టర్ తో పాటు టైటిల్ కూడా రిలీజ్ చేయనున్నారు మేకర్స్.అఖిల్ 5వ సినిమాను డైరెక్టర్ సురేందర్ రెడ్డి తెరకెక్కించనున్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ మొత్తం సిద్ధం చేసి షూటింగ్ త్వరగా ప్రారంభించేందుకు వెయిట్ చేస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి కొన్ని వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అదేంటంటే.. సురేందర్ రెడ్డి సినిమాలో అఖిల్ స్పై క్యారెక్టర్ పోషిస్తున్నట్లు టాక్. ఈ భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కనున్న ఈ సినిమాకు టైటిల్ కూడా ఇదే అంటూ ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. అఖిల్ – సురేందర్ సినిమాకు 'ఏజెంట్' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరి అదేనో కాదో రేపు తెలిసిపోతుంది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ గురించి కూడా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ఆ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. ఈ సినిమాను ఏకే ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర నిర్మిస్తున్నాడు.

# బాక్సాఫీస్ వద్ద చిరంజీవి – బాలయ్య లకు పోటీ తప్పదా..?



మెగాస్టార్ చిరంజీవి – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటిస్తున్న సినిమా "ఆచార్య". కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా మే 13న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే ఇప్పుడు 'ఆచార్య' చెప్పిన తేదీకి రాకపోవచ్చని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఇంకా మిగిలి ఉండటంతో విడుదల తేదీ వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇదే కనుక జరిగితే మే 14వ తేదీని లాక్ చేసుకున్న విక్టరీ వెంకటేష్ 'నారప్ప' సినిమాకి లైన్ క్లియర్ అవుతుంది. ఇక 'ఆచార్య' ఆ డేట్ న రాకపోతే మే 28న 'బీబీ3' సినిమాతో పోటీ పడే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారు.నందమూరి బాలకృష్ణ – డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో తెరకెక్కుతున్న హ్యాట్రిక్ మూవీ '%బీబీ%3' ని మే 28న విడుదల చేస్తామని ప్రకటించారు. ఒకవేళ 'ఆచార్య' మే 13 నుంచి తప్పుకొని అదే నెల 28కి రావాలని చూస్తే మాత్రం ఈసారి సమ్మర్ బాక్సాఫీస్ బరిలో బాలయ్య – చిరంజీవి పోటీ పడే అవకాశం ఉంది. సీనియర్ స్టార్ హీరోలిద్దరూ దశాబ్దాలుగా బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా అనేక సీజన్స్ లో పోటీ పడ్డారు. మరోసారి చిరు – బాలయ్య మధ్య పోటీ అనివార్య కానుందా లేక 'ఆచార్య' ఇంకా లేట్ కానుందా అనే విషయం మరికొన్ని రోజుల్లో తెలిసిపోతుంది. కాకపోతే మాస్ మహారాజా రవితేజ 'ఖిలాడి' చిత్రాన్ని అదే రోజు రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే అనౌన్స్ చేశాడు. మరి త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్స్ విడుదల తేదీలపై క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# రాజశేఖర్ క్రేజ్ ను పట్టిన 'ఆర్జీవీ దెయ్యం'!




సినిమాల్లో సహజంగా దెయ్యాలు మనుషులను పడతాయి.. కానీ.. ఇప్పుడు ఆర్జీవీ దెయ్యం రాజశేఖర్ క్రేజ్ను పట్టుకుందా? అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు సినీ జనాలు! ప్రస్తుతం పరిస్థితులు.. ఆర్జీవీ మార్కెటింగ్ స్ట్రాటజీ గురించి తెలిసిన వారు ఇది నిజమేనని కూడా అంటున్నారు.యాంగ్రీ యంగ్ మెన్ గా టాలీవుడ్లో తనదైన ముద్ర వేసిన రాజశేఖర్.. ప్రస్తుతం డిఫరెంట్ జోనర్లలో సినిమాలు ప్రకటించి అందరనీ ఆశ్చర్య పరుస్తున్నారు. లలిత్ దర్శకత్వంలో 'శేఖర్' అని ఓ సినిమా ప్రకటించారు రాజశేఖర్. గతంలోనే ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్లో రాజశేఖర్ యాభై సంవత్సరాల వ్యక్తిగా తెల్లగడ్డం పిల్లి కళ్లతో కనిపించారు. దీంతో.. ఈ లుక్ అందరినీ ఆకట్టుకుంది.రాజశేఖర్–వెంకటేష్ మహా కాంబినేషన్లో మరో సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రానికి 'మర్మాణువు' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. పేరుతోనే ప్రత్యేకత సొంతం చేసుకున్న ఈ సినిమా పోస్టర్ ను ఆ మధ్య రిలీజ్ చేశారు. ఈ సినిమా చాలా భిన్నంగా ఈ సినిమా ఉండబోతోందని పోస్టర్ ద్వారానే కన్వే చేశారు. ఇవి రెండు కాకుండా.. మూడో చిత్రం కూడా ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా సెక్స్ ట్రాఫికింగ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతుందని సమాచారం.ఈ విధంగా వైవిధ్యమైన చిత్రాలను ప్రకటించడంతో అందరి దృష్టి రాజశేఖర్ పై పడింది. అయితే.. రాజశేఖర్ క్రేజ్ ను ఆర్జీవీ యూజ్ చేసుకోవాలని చూస్తున్నాడని అంటున్నారు. గతంలో రాజశేఖర్ తో 'పట్ట పగలు' అనే హారర్ మూవీ తీశాడు వర్మ. కానీ.. వివిధ కారణాలతో ఆ చిత్రం రిలీజ్ కాలేదు. అయితే.. ఇప్పుడు ఆ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి చూస్తున్నాడు వర్మ.సినిమా పేరును 'ఆర్జీవీ దెయ్యం'గా మార్చి ఏప్రిల్ 16న రిలీజ్ చేయడానికి చూస్తున్నారని సమాచారం. ఈ చిత్రంలో ఓ టీనేజ్ అమ్మాయికి తండ్రిగా నటించారు రాజశేఖర్. అంతేకాదు.. ఈ సినిమాలో మేకప్ లేకుండా నటించారు. ప్రస్తుతం రాజశేఖర్ క్రేజ్ పెరిగిన నేపథ్యంలో.. ఈ సినిమాను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాడట ఆర్జీవీ. మరి ఎంత వరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.

# వకీల్ రాక ముందే కుటుంబ హీరోని దించాలా?

ఇండస్ట్రీలో హీరోల కుమారులు హీరోలు అవ్వడం రెగ్యులర్. నిర్మాతల వారసులు హీరోలుగా వస్తున్నా ఎవరూ నిలబడడం లేదు. బెల్లంకొండ వారసుడు శ్రీను మినహా ఇతర పేర్లేవీ వినిపించడం లేదు. అయినా ఇక్కడ ప్రయత్నాలు ఏవీ ఆగడం లేదు. ఇక దిల్ రాజు కుటుంబం నుంచి ఒక హీరో వస్తున్నాడు అంటూ చాలా కాలంగా ప్రచారం ఉంది. కానీ ఇంతకాలం అతడు ఎలా ఉంటాడు? అన్నది తెలుగు ఆడియెన్ కి సస్పెన్స్.అయితే ఎట్టకేలకు దిల్ రాజు తన కుటుంబ హీరోని పరిచయం చేసేందుకు డేట్ ఫిక్స్ చేశారు. ఈనెల 9న వకీల్ సాబ్ రిలీజవుతుంటే.. ఒకరోజు ముందు రాజుగారి మేనల్లుడు ఆశిష్ తొలి చిత్రం ఇంట్రడక్షన్ వీడియోని విడుదల చేస్తుండడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రానికి రౌడీ బాయ్స్ అనేది టైటిల్. హుషారు ఫేమ్ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. క్యూటీ అనుపమ పరమేశ్వరన్ డెబ్యూ హీరో సరసన నటిస్తోంది.హుషారు లాంటి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ తెరకెక్కించిన హర్ష ఈ చిత్రంలో దిల్ రాజు కుటుంబ హీరోని ఎలా చూపించనున్నారు? అన్నది ఆసక్తికరం. మరో యువతరం ప్రేమకథా చిత్రమిదని.. వినోదానికి కొదవుండదని ఇన్ సైడ్ గుసగుసలు వినిపిస్తున్నాయి. దిల్ రాజు– శిరీష్ శ్రీ వెంకటేశ్వర



క్రియేషన్స్ బ్యానర్ లోనే రౌడీ బాయ్స్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. మాదీ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. డెబ్యూ హీరో లక్ ఎలా ఉందో చూడాలి.

# అంచనాలు పెంచుతున్న పుష్ప టీజర్.. బరిలోకి స్టార్ ఎడిటర్!

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ – క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో హ్యాట్రిక్ సినిమాగా రూపొందుతుంది పుష్ప. ఫస్ట్ టైం బన్నీ పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈసారి సుకుమార్ కూడా పాన్ ఇండియా రేంజిలో సాలిడ్ హిట్ కొట్టాలనే కసితో ఉన్నాడు. అయితే ప్రస్తుతం బన్నీ అభిమానుల దృష్టంతా పుష్ప టీజర్ పైనే పడింది. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టినరోజు ఉండటంతో ఈరోజు బర్త్ డే స్పెషల్ గా పుష్ప టీజర్ విడుదల చేయనున్నారు మేకర్స్. ఇటీవలే విడుదల చేసిన ప్రీలోడ్ వీడియోకు అద్భుతమైన రెస్పాన్స్ దక్కింది. మరిప్పుడు టీజర్ ఎలా ఉండబోతుందో అంటూ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు ఫ్యాన్స్. మరి పుష్ప టీజర్ విషయంలో మైత్రి వారు సుకుమార్ టీమ్ భారీ స్కెచ్ వేసినట్లు టాక్.ఈరోజు విడుదల చేయనున్న టీజర్ పై అంచనాలు ఓ రేంజిలో నెలకొన్నాయి. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే సుకుమార్ బృందం ఈ సినిమా టీజర్ ఎడిట్ చేయడానికి తమిళ స్టార్ ఎడిటర్ ఆంథోని రూబెన్ ను లైన్ లోకి దింపారు. సూపర్ స్టార్ రజినీకాంత్ దళపతి విజయ్ తలా అజిత్ సినిమాలను ఎడిట్ చేసిన ఆంథోని ఇప్పుడు పుష్ప టీజర్ కట్ చేసాడట. మరి స్టార్ హీరోల సినిమాలకు అద్భుతమైన ఎడిటింగ్ చేకూర్చే ఆంథోని పుష్ప టీజర్ ఎలా రెడీ చేసాడనే ఇంటరెస్ట్ అందరిలో ఆసక్తి రేపుతుంది. ఇదిలా ఉండగా.. ఈ సినిమాలో అల్లు





అర్జున్ లారీడ్రైవర్ పాత్రలో నటిస్తుండగా.. హీరోయిన్ గా రష్మిక మందన నటిస్తోంది. ఆగష్టు 13న విడుదల కాబోతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

# ఓటీటీలో జాతిరత్నాలు.. ఎప్పట్నుంచి అంటే..?

అండర్ డాగ్ గా బరిలోకి దిగి.. వరల్డ్ కప్ కొట్టిన జట్టులా తయారైంది 'జాతిరత్నాలు' సినిమా! ఈ చిత్రం సాధించిన విజయం చూసి.. ఇండస్ట్రీ మొత్తం నోరెళ్లబెట్టిందంటే అతిశయోక్తి కాదు. ఇప్పటి వరకు ఈ సినిమా దాదాపు 65 కోట్ల మేర వసూళ్లు సాధించిందని అంచనా.నవీన్ పొలిశెట్టి రాహుల్ రామకృష్ణ ప్రియదర్శి కాంబినేషన్ ప్రేక్షకులు ఏ స్థాయిలో ఎంజాయ్ చేస్తున్నారో.. సినిమా కలెక్షన్లే చాటిచెబుతున్నాయి. కరోనా తర్వాత వచ్చి ఇండస్ట్రీలో ఎన్నో రికార్డులను బద్దలు కొట్టిన 'ఉప్పెన' సినిమాను కూడా క్రాస్ చేసిందీ మూవీ. ఓవర్సీస్ లో ఉప్పెన కన్నా అధికంగా కలెక్షన్లు కొల్లగొట్టి ఔరా అనిపించింది.దర్శకుడు కావాలనే లాజిక్కులు వదిలిపెట్టగా.. జనాలకు కూడా అదే నచ్చింది.




కేవలం.. నవ్వడం అనే విషయాన్ని మాత్రమే ఫోకస్ చేసిన ఆడియన్స్.. మరే పాయింట్ ను కూడా పట్టించుకోలేదు. కీర్తిసురేష్ విజయ్ దేవరకొండ గెస్ట్ అప్పియరెన్స్ కూడా ఆకట్టుకుంది. దర్శకుడి కామెడీ యాంగిల్ ను ఓన్ చేసుకున్న ప్రేక్షకులు.. అద్దిరిపోయే బ్లాక్ బస్టర్ ను అందించారు.ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ ఏమంటే.. జాతిరత్నాలు ఇకనుంచి కంప్రెస్డ్ వెర్షన్ లో అలరించబోతోంది. అదేనండీ.. ఓటీటీలో. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం.. సినిమా విడుదలైన నెల రోజులకు ఓటీటీలో విడుదల కాబోతోంది. ఏప్రిల్ 11 నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ లో ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. మరి ఇక్కడ ఎలాంటి రికార్డు నమోదు చేస్తుందో చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com